శశివదనా నవమదనా నేనిదుర లేక తుమ్మెదఃలొదలచేనదఁతి
హర్షం ముదము విబోధము ఔత్సుక్యం త్రాసం
చింత

వెన్నెలసుభదరితి ॥భాసురసద్గుణసాంద్ర॥
అసూయ త్రాసము
చింత

2. ఏరా నిన్నే నమ్మియున్నారా మదనావతార
వితర్కం, దైన్యం, ధృతి ముదము

యించక నమరులోర్వలేరా యీరాత్రికైనరారా
ఆలస్యం, మోహం గ్లాని ఔత్సుక్యం, దైన్యం
విషాదం, చింత
నిర్వేదం

కళఃబూరకౌగలియ్యరా దయమీర ననుగారవించక
మోహం, ఔత్సుక్యం దైన్యం విషాదం, వితర్కం

ఇటునేరమెంచితే తరమా మాయిల్లుదూరమా ॥భాసుర॥
విషాదం, గ్లాని వితర్కం దైన్యం, వితర్కం, శంక
నిర్వేదం

3. వెలుగోటిబంగారేచధీర నన్నేలుకోరా
దైన్యం ఔత్సుక్యం

అలగినన్నలయించమేర పలుమారువేడినందుకుఫలమా
గ్లాని, విషాదం, వితర్కం ఔత్సుక్యం, నిర్వేదం

ఇదిచలమా తమిదలమా నిలగలమా
వితర్కం, శంక వితర్కం, విషాదం త్రాసం
విషాదం

అతలిరుబోణి బోధనలువినక దయచిలకరా
అసూయ ఉగ్రత, ధృతి దైన్యం, విషాదం
చింత

యికనైన పలుకరా ॥భాసురసద్గుణసాంద్ర॥
ఆలస్యం, ఔత్సుక్యం
దైన్యం

52. సావేరిరాగము. చాపుతాళము.

నాయికస్వీయ, ఖండిత, మధ్య, నాయకుడు, ధృష్టుడు, అద్భుతరసం, విరహావిప్రలంభశృంగారము.

దైన్యము, అసూయ, వ్రీడ, వితర్కము, అమర్షము, రోషము, ధృతి, మోహము, హర్షము.

పల్లవి. బాగాయ నీవగలెల్లమా బాగాయ
దైన్యం అసూయ, అమర్షం

అనుప. బాగాయెమువ్వగోపాల నీవగలెల్లమా బాగాయె
అమర్షం, అసూయ దైన్యం

1. నీకుచేమముప్పులందిచ్చేది నీవానెలతకందిచ్చేది.
దైన్యం, ముదము అసూయ, వితర్కం

లోకులందరునవ్వేది అదిగాక మరేమో ఆగడముజేసేదెల్ల ॥బా॥
వ్రీడ, రోషము వితర్కం రోషము, అసూయ
వితర్కం

2. నిన్ను నేసొగలించేది నీవానీరజాక్షి నిదలచేది
దైన్యం, ముదము అసూయ, స్మృతి
వితర్కం

నన్నునీవాడుకొనేది అల్లినబోటిసిగ్గను నవ్వుకొనేది ॥బాగా॥

వితర్కం, దైన్యం   అసూయ, అమర్షం, రోషం

వితర్కం

3. కూడినేనినులాలించేది మువ్వగోపాలనీవలగేది

మోహం, ముదము   దైన్యం, వితర్కం, అమర్షం

చాడిమాటలువినేది నన్నుచౌకజేసియల్ల

అమర్షం, వితర్కం   విషాదం, వితర్కం

సభినిమెచ్చేది ॥బాగాయె॥

అసూయ, ధృతి

విషాదం, వితర్కం

53. భైరవిరాగం, త్రిపుటతాళము.

నాయికస్వీయ, ఖండిత, మధ్యధీరాధీర, నాయకుడు, శఠుడు, అయోగవిప్రలంభశృంగారము, రౌద్రరసము.

స్మృతి, రోషముతోగూడినగర్వము, వితర్కము, శంక, చింత, దైన్యము, విషాదము, నిర్వేదము, అవహిత్థ, విషాదముతోగూడిన, దైన్యము, ఔత్సుక్యముతోగూడినవిషాదము, దైన్యముతోగూడినవిషాదము, ఆవేగముతోగూడిన విషాదము, ఔత్సుక్యము, ధృతి, అభ్యాసము, ఆర్తి, ఆలస్యము, ఉన్మాదము, స్మృతి, విషాదమువల్ల పుట్టిన దైన్యము, అసూయతోగూడినబోధము, బోధము, మతి, అసూయ, శ్రమ, సుప్తి, హాసము, వితర్కముతోగూడినస్మృతి, రతులు, శైత్యోపచారములు.

పల్లవి. ముందటివలెనాపై నెనరున్నదాసామి ముచ్చటలికనేలరా ॥ముం॥

స్మృతి, రోషముతో గూడినగర్వము }   వితర్కం, శంక   చింత, దైన్యం

దైన్యం   విషాదం, వితర్కం

అనుప. ఎందుకు మొగమిచ్చి కపుమాటలాడేవు మేరగాదురపరా

వితర్కం, విషాదముతో గూడిన దైన్యం, శంక   దైన్యముతో గూడినవిషాదం

అవహిత్థ   వితర్కం, శంక

1. పిలువనంపినరావు పిలచిన గైకోవు పలుమారు వేడిన పలుకవు

ఔత్సుక్యముతో గూడిన విషాదం వితర్కం } ఆవేగముతో గూడిన విషాదం, వితర్కం } దైన్యముతో గూడిన విషాదం   ధృతి విషాదం

వలపునిలుపలేక చెలువుడనుచునిన్ను తలచితలచి

ఔత్సుక్యం నిర్వేదం   హర్షం   ధృతి మతి   ఆధ్యానము

చాలాతల్లడిల్లుచేగాని ॥ముం॥

ఆర్తి, ఆలస్యము ఉన్మాదము

శైత్యోపచారములు

శంక, వితర్కం

2. చిన్ననాటనుంచి చేరినదెంచక నన్ను చౌకజేసేది న్యాయమా

స్మృతి, మతి, ధృతి   వితర్కం హర్షం, విషాదం   వ్రీడ   నిర్వేదం, విషాదముతో గూడిన దైన్యం, వితర్కం, శంక నిర్వేదం

వన్నెకాడనీదు వంచనలెరుగక నిన్నసబనిలేదు నేజేయుపూజను॥

ఔత్సుక్యముతో గూడినవిషాదం } స్మృతి, అవహిత్థ పశ్చాత్తాపం } రోషంతో గూడిన గర్వము, అసూయ } మతి, నిర్వేదం చింత, విషాదము దైన్యం

వితర్కముతో గూడిన స్మృతి } తో గూడిన బోధము, బోధము

3. కలువలరేడంచు కంచివరదానిన్ను లలనాయింత

హర్షం ధృతి   దైన్యం   మతి అసూయ

దూరమురానిచ్చేనా

!రోషముతో గూడిన గర్వం వితర్కం శంక

ఆగారువింపని కేళిని పలుమారుకొనుచునన్న కలసినపాపాసకా

శ్రీము సుప్తి హర్షం } మతి హర్షం వితర్కముతో గూడిన
కామకేళి } ఆశ్లేష స్మృతి, శంక, విషాదం

కన్నుగానుటవచ్చితివా॥

అసూయ వితర్కం శంక

54. బ్యాగడ రాగము, చాపుతాళము.

నాయికసామాన్య ఖండిత ప్రౌఢ ధీర, కనిష్ఠ నాయకుడు, శఠుడు ఈర్ష్యామానవిప్రలంభ శృంగారము, కరుణారసము, హాస్యరసము, అమర్షము, వితర్కము, ఉగ్రత, విషాదము, అవహిత్థ, అసూయ, గర్వము, ఆవేగము, స్మృతి, జడత, వ్రీడ, ధృతి, దైన్యము, మాయలు, తిరస్కారము, పశ్చాత్తాపము.

పల్లవి. రామభారమంపినాడా రానురాను నేరానోయనుచూ ॥రా॥

అమర్షం వితర్కం ఉగ్రత అసూయ గర్వం ధృతి

హాస్యరసం అమర్షం తిరస్కారము.

అనుప. మాయవాదివామువ్వగోపాలుమాటనమ్మరాదెన్నటికైనా

మాయలు దైన్యం అసూయ అమర్షం వితర్కం ధృతి

ఉగ్రత

1. చిత్తమొకరిమీదనుండు చిరునవ్వునవ్వుచుండు

అసూయ అవహిత్థ అవహిత్థ ధృతి

భక్తిగలిగినట్లుయుండు భావములాగేయుండు ॥రా॥

అవహిత్థ ధృతి అసూయ ధృతి విషాదము

2. గడియకొకరితో సరసము గనుకురాలైతే చాలాఘుసము

అసూయ విషాదం ధృతి. గర్వము అమర్షం ధృతి

నడకజూచితేవేరేవిధము నాలుకపైనుండునమృతము ॥రాయ॥

ఆవేగము అవహిత్థ ధృతి అవహిత్థ ధృతి అసూయ

3. తొలుతగూడినకూటమేచాలు వలపులుంచనిదారేటిమేలు

స్మృతి రతులు ధృతి మోహం పశ్చాత్తాపం ధృతి
జడత, వ్రీడ తిరస్కారం

చలపాదిమామువ్వగోపాల చాలుచాలునిదేపదివేలు ॥రాయ॥

అసూయ దైన్యం వితర్కం స్మృతి ధృతి
అసూయ, గర్వం

1. వర్తమానములో:—

1. చెలినిపంపుట (2) రుక్కాయిచ్చుట (3) మాటచెప్పించుట (4) నగలుయిచ్చెదననిఅనుట యీమొదలైనవి వర్తమానించవలెను.

2. ఆనవాలుయిచ్చుటఅనగా:—

1. నాయికానాయకులకు రహస్యముగామాటచెప్పుట
2. తనదైనవస్తువును గుర్తుయిచ్చుట

} యీమొదలైనవికనపర్చవలెను

3. సందేశమనగా:—పూరికిబోయివున్న నాయకునకు తనసంగతులను సఖులముఖముగా తెలుపుట

4. దూతికలు:—

1. ప్రిహితఅనగా జారస్త్రీ జారపురుషులకు మాటలు పొందికగా జెప్పుట.

2. ఉద్విహిత అనగా జారస్త్రీ జారపురుషులకు సంభోగక్రమమును జెప్పుట.

3. పత్రిహారిని అనగా జారస్త్రీ జారపురుషులకు అర్థపత్రిగ్రహణ కాలమందు వారువారు చేయదగిన కార్యములనుజెప్పునది.

5. పత్రికాదూతిక అనగా జారస్త్రీ ప్రియునకు మన్మథపత్రిక పం
పించగా పట్టుకుబోవునది.

55. కన్నడరాగము, రూపకతాళము.

నాయికస్వీయ, మధ్యధీరాధీర, ఖండిత, నాయకుడు శఠుడు, ఉత్తమ, సఖిపార్శ్వచారిణి.

మానవిప్రలంభశృంగారము, కరుణారసము.

విషాదము, చింత, దైన్యము, వితర్కము, ధృతి, గర్వము, అసూయ, నిర్వేదము, ఉన్మాదము, రోషము, ఉగ్రత, అమర్షం, ముదము, శంక.

పల్లవి. అడుగడుగున కలిగిపోవునది యతనికిమేలుటమ్మా

దైన్యం విషాదం, చింత ధృతి, వితర్కం, దైన్యం

అనుప. అడలకడుగ నోరులేదటమ్మా మీరసబెట్టి

వితర్కం అసూయ, దైన్యం విషాదం, అవ

ఒడలెరుగనిసివమునెప్పుడు పుడమినిరానేరదమ్మా

ఉన్మాదం, గర్వం, దైన్యం నిర్వేదం, ధృతి, చింత

నుడివెదమాయింటిగట్టు నోరులెరుగరమ్మా ॥అడుగడుగున॥

విషాదం, గర్వం రోషం, నిర్వేదం, ధృతి

1. మిద్దిమీదిపరుగులు మీసాలపై తేనెలు

అసూయ గర్వం

కొద్దికాలమేగాని కొనసాగునటమ్మా

నిర్వేదం, అసూయ ధృతి, విషాదం

పొద్దుమీరెఅర్ధరాత్రి వేళనాడకేగుచుండ

ఉగ్రత, అమర్షం అసూయ, రోషం

పొద్దుగానిపొద్దు వేళపోవరాదంటినమ్మా ॥అమగమగున॥
విషాదం, అమర్షం ధృతి, వితర్కం, ఉగ్రత, దైన్యం

2. పగలొక్కనాడైనకంటి కనుపడినేనెరుగనమ్మా
విషాదం, చింత విషాదం, చింత, ధృతి

తగులుమారియొకతె బాగతగులుకొనెగదమ్మా
అసూయ, వితర్కం రోషం, అసూయ, ధృతి

సొగసుమీరసొగసుజేసి మొగముచూచుచుండునమ్మా
హర్షం అమర్షం అసూయ ధృతి, దైన్యం

మొగముఅద్దములున్నవమ్మా మొగమాటమేలనమ్మా
గర్వం అసూయ విషాదం, వితర్కం, శంక

3. పెరటిచెట్టుమందుమీద ప్రియముగలుగునగునటమ్మా
విషాదం, ధృతి విషాదము, వితర్కం, శంక, దైన్యం

పరులుబెట్టునెట్టిదైన పరమార్థముటమ్మా
అసూయ, శంక, వితర్కం ధృతి, శంక, వితర్కం

ధరనుసింహానగరరంగ ధాముఃనికనవ్వకమ్మా
విషాదం, చింత అసూయ, రోషం, వితర్కం
ధృతి, శంక

మురిపెములికమానవమ్మా తవిలినమరిదొరకడమ్మా ॥అమ॥
విషాదం, చింత, ధృతి నిర్వేదం, విషాదం, చింత
ధృతి

56. నాదనామక్రియరాగం, త్రిపుటతాళం.

నాయిక, స్వీయ, విరహోత్కంఠిత, సురతప్రియయగుప్రౌఢ, శఠుడు, విరహవిప్రలంభశృంగారము, కరుణారసము, అద్భుతరసము. సఖిపార్శ్వచారిణి:—

దైన్యము, ఆలస్యము, ఆధ్యానము, వితర్కము, విషాదము, నిద్ర, ఆలస్యముచే సంచారిపదమంతటయున్నది-

పల్లవి- అయ్యయో వేగరా యెనా నాసామికి ॥అయ్యయో॥
దైన్యం, ఆధ్యానము, వితర్కం విషాదం

అనుప- పయ్యెదమీద జేరి పవ్వళించియుండే సామికి ॥అయ్యయో॥
దైన్యం, విషాదం ఆధ్యానము, వితర్కం

1. వెలిదినా మోము చెప్ప వేయక కనుగొన
హర్షం హర్షం
కలయనిండుసంజ చీకటిగ్రమ్మితే
దైన్యం ధృతి
కలికినీముద్దుమోము గానరాకయుండునని
విషాదం ధృతి, ఆలస్యం
తెలిసిపొద్దుండగానే దీపము దెమ్మనేసామికి ॥అయ్యయో॥
ఆలస్యం, విషాదం దైన్యం, వితర్కం
విషాదం, ఆధ్యానము

2. ననబోణివినవమ్మ నాపై చాలా ప్రేమచే
దైన్యం ఆధ్యానము
తనదంతమునవా యధరమునొక్కి
దైన్యం మోహం, విషాదం
మొనసిమాటాడిన మోవివిడువవలెనని
విషాదం వితర్కం, విషాదం
అనువుగచేసైగ లాడుచునుండే సామికి
హర్షం వితర్కం, ఆలస్యం, దైన్యం

3. మదిరాక్షి వినవమ్మ మాముద్దుగోపాలుడు
దైన్యం

నిదురించినకౌగిలి వద లేననపదిరిశయ్యమీద

నిద్ర వితర్కం, మోహం, విషాదం, చింత

దుప్పటికొంగులునలుగు ముదముతోగట్టిగ

విషాదము ముదము, ధృతి

ముడిగొనుమనుసామికి ॥అయ్యయ్యో॥

దైన్యం, చింత

విషాదం

57. శహానరాగం. చాపుతాళము:

నాయికస్వీయ, విరహోత్కంఠిత, ప్రౌఢ, నాయకుడుపతి, అయోగవిప్రలంభశృంగారము, కరుణారసము.

1. చరణములో గుణములున్న, 2, 3 చరణములలో తటస్థములు, అలంకృతులు వున్నవి.

దైన్యము, నిర్వేదము, అసూయ, విషాదము, చింత, ముదము, ఔత్సుక్యము, తటస్థములు, ఉద్దీపనములు :—

పల్లవి. ఆడదానిజన్మమెత్తి సఫలమేమి అతివరో వ్యర్థమమ్మా

దైన్యం అసూయ నిర్వేదం అసూయ

అనుప. మేడలుమిద్దెలు మెండుగలిగిన నేమి

ఔత్సుక్యం ముదము విషాదం

అసూయ

యీడైనవిభునితో నెనసియుండకపోతే ॥ఆడదాని॥

ఔత్సుక్యం విషాదం దైన్యం

1. అతివమిక్కిలిరూప వతియైతే నేమి

దైన్యం అసూయ నిర్వేదం చింత

సతతముపతిభక్తి సలిపితే నేమి

ముదము విషాదము నిర్వేదం వితర్కం

అతులితవ్రతములు ఆచరించిననేమి
ముదము చింత నిర్వేదం దైన్యం
పతితోడహితవుగా పలుకులేకపోతే ||ఆడదాని||
ఔత్సుక్యం విషాదం నిర్వేదం దైన్యం

2. వెలవిరివివస్త్రాలు వెయ్యిగట్టిననేమి
అసూయ విషాదం నిర్వేదం ముదం
సలలితనవరత్న సరులుబెట్టిననేమి
ఔత్సుక్యం నిర్వేదం అసూయ
కలిమి అందరికంటె గలిగియుంటేనేమి
అసూయ నిర్వేదం ముదము
ఫలకాలమునాడు పతినిగూడకపోతే ||ఆడదా||
ఔత్సుక్యం నిర్వేదం, విషాదం
చింత

3. కస్తూరిగంధము గల్పిపూసితేనేమి
ముదము నిర్వేదం, దైన్యం
విస్తారముగవిరహ ముండిననేమి
అసూయ, మోహం నిర్వేదం
శిస్తుగపువ్వులు శృంగారించిననేమి
ముదము నిర్వేదం
కస్తూరిరంగడను కలసియుండకపోతే ||ఆడదానిజన్మ||
దైన్యం, ఔత్సుక్యం విషాదం, చింత
నిర్వేదం

N. B. ఫలకాలములనగా:—

1. ముంగురులు వంకరగుట.

2. కన్నులయందు బాష్పములుకలుగుట.

3. పలుకులయందు చాతుర్యముగలుగుట.

4. చన్నులయందు కాఠిన్యముకలుగుట.

5. నడుముఅసియాడుచు కాన్పించుట.

6. పిరుదులు భారముంగుట.

7. నడకలు మందమగుట.

8. చేతులు పాదములు మెరసిగుట.

9. నూగారుయేర్పడుట యీ మొదలైనవి తటస్థించును.

స్త్రీకి బాల్యమువదలి యౌవనారంభము సూచించేటి కళకలి గెడి అవయవస్ఫుటములు.

58. కాంభోజిరాగం, చాపుతాళము.

నాయిక స్వీయ, ముగ్ధ, విరహోత్కంఠిత, నాయకుడు శఠుడు, కరుణారసము, శృంగారరసము.

దైన్యము, విషాదము, ఔత్సుక్యము, హర్షము, మోహము, చింత, గ్లాని, శంక, ధృతి. ఆర్తి, ఆలస్యము, మాయలు, వితర్కం, స్మృతి.

పల్లవి. ఇదిన్యాయమాసీకు ఇతరులవలచేది ఇంతినేనోకతుంటగా॥ఇది॥

దైన్యం, విషాదం ఔత్సుక్యం హర్షం, చింత
వితర్కం మోహం

అనుప. సనయహృదయుడనే సమర్థాడినెలలాయె

దైన్యం, హర్షం విషాదం, గ్లాని

సరిగునననుగూడ సమయమైయుండగ ॥ఇదిన్యాయమా॥

దైన్యం, ఔత్సుక్యం   హర్షం, ధృతి

ఆలస్యం

1. చిన్ననాఁడేయా శృంగారవనములో

దైన్యం, హర్షం   హర్షం

చెన్నమీరగమనము చేరికూడుండగ

హర్షము   ధృతి, దైన్యం

వన్నెకాఁడనాడె డన్నమాటనేమ

దైన్యం, స్మృతి   శంక, వితర్కం

మానగూర్చకనీవు విడలించుకొనిపొయ్యె ॥ఇదిన్యాయ॥

ఔత్సుక్యం   గ్లాని, చింత, విషాదం

2. సొక్కియున్న వేళ చిక్కినొక్కుచు

ఆర్తి, దైన్యం   మోహం, దైన్యం

మక్కువతో నన్ను మరచిపోనుచు

మోహం   ధృతి, దైన్యం

చెక్కువిధమునా కొట్టుబెట్టియిప్పుడు

దైన్యం, విషాదం   ప్రమాణకం, వితర్కం

చక్కనిసామిగా టక్కుజేసిపొయ్యెద ॥ఇదిన్యాయమా॥

దైన్యం, ఔత్సుక్యం   గ్లాని, విషాదం

చింత

ఇంద్రజాలాదిమాయలు

3. నిన్నుజూడకఅర నిముషముతాళర

దైన్యం విషాదం   ఆలస్యం. గ్లాని. ఆర్తి. చింత.

కొన్నమగడునీ వనియనుకొంటిరా

దైన్యం హర్షం   ఔత్సుక్యం ధృతి

వెన్నెలగాసెర వేడ్కతో గూడర

గ్లాని మోహం, హర్షం, దైన్యం

పన్నగశయన శ్రీ పార్థసారథియైపు ॥డిదిన్యాయమా॥

హర్షం విషాదం, చింత దైన్యం

N. B. పరిమాణకములకు పట్టవలసిన భావములు.

1. నీయధరామృతము పానముజేసినట్లు
2. నీచెక్కిలిముద్దాడినట్లు
3. నీమోమును చుంబించినట్లు
4. నిన్ను కౌగలించుకొన్నట్లు

యీభావములు పట్టవలెను.

59. బిలహరి రాగం త్రిపుట తాళము.

నాయికస్వీయ విరహోత్కంఠిత, సామాన్యప్రౌఢ, శఠుడు, విరహావిప్రలంభశృంగారము, కరుణారసము, అద్భుతరసము, దైన్యము, వితర్కము, శంక, అమర్షము, విషాదము, ధృతి, స్మృతి.

పల్లవి. ఇంత తెలసివుండి యీగుణమేలరా ॥ఇంత తెలసి॥

దైన్యం వితర్కం, శంక, అమర్షం

అనుప. పంతమామువ్వగోపాల నాసామిగ ॥ఇంత॥

వితర్కం, శంక, దైన్యం విషాదం

1. అలుకజేసియింటికి రావైతివి నెనరైన

దైన్యం వితర్కం, శంక, విషాదం

చెలికత్తెలున్నారా పిలువవచ్చేరా

అమర్షం, వితర్కం, వితర్కం, శంక

చెలికత్తెలైననీవే చెలువుడవైననీవే

దైన్యం, ధృతి విషాదం, ధృతి

తలచిచూడనా పాలిదైవమునీవే ॥ఇంత తెలిసివుండి॥

స్మృతి, దైన్యం, దైన్యం, ధృతి

2. వింతదానివలెనన్ను వేరుజేసిరావైతివి

అసూయ, ధృతి అమర్షం, విషాదం

అంతరంగులున్నారా నిన్నాదరించేరా

వితర్కం శంక అమర్షం, వితర్కం, శంక

అంతరంగమైననీవే నన్నాదరించిననీవే

దైన్యం ధృతి దైన్యం ధృతి

చింతించిచూడనా జీవస్వామివినీవే ॥ఇంత తెలిసివుండి॥

స్మృతి, దైన్యం ధృతి, దైన్యం, విషాదం

3. శ్రీనిధిమువ్వగోపాల చేపట్టిననన్నేలితివి

దైన్యం, విషాదం, హర్షం, ధృతి

నానేర్పులెవరైనా నానందించేరా

దైన్యం, వితర్కం, వితర్కం, శంక

నానేర్పులైనానీవే నమ్మికలిచ్చినానీవే

దైన్యం, . ధృతి, ధృతి దైన్యం

యానగాబల్కెదనా యానందమైననీవే ॥ఇంత తెలిసి॥

పరిమాణకము, దైన్యం, దైన్యం, ధృతి, హర్షం

60. సౌరాష్ట్రరాగము, ఆదితాళము.

నాయికస్వీయ, నవోఢ, విరహోత్కంఠిత, నాయకుడు, పతివిరహ విప్రలంభశృంగారము, కరుణారసము, సఖిపార్శ్వచారిణి, అధాదర్శనము.

వితర్కము, శంక, మోహము, ఆర్తి, నిర్వేదము, చింత, దైన్యము, గ్లాని, ఆవేగము, ఔత్సుక్యము, హర్షం, ధృతి.

పల్లవి. ఇంతివినవే యీరాజశేఖరుండెవడో దెలుపరాదటవే ॥ఇం॥

దైన్యం   దైన్యం, వితర్కం, శంక   వితర్కం, శంక

అనుప. కాంతయీతడు బంగారేచధరణీకాంతుడో జయంతుడో

హర్షం,   వితర్కం, శంక   వితర్కం, శంక

శ్రీమంతుడో ॥ఇంతివినవే॥

శంక, వితర్కం

1. చానవీనినెమ్మోముపున్నమ చందమామచందముమీరు

దైన్యం   హర్షం   ధృతి

వీనికన్నులువెలితమ్మిరేకుల విధమునసలరారు

ఔత్సుక్యం   హర్షము, ధృతి

తేనెలొల్కుసునజుల్కు వీనితేటలైనమాటలుసొరు

హర్షం   ధృతి   హర్షం   దైన్యం

వీనిమేనుకాంతులునేమాను కడానిగేరుగదవే

ఔత్సుక్యం   నిర్వేదం, ధృతి

నేనేమనిదెలుపుదు యీతనిపెన్నెరులందము

వితర్కం, శంక, స్వేదం   హర్షం, నిర్వేదం

అళిబృందముచందమువును కౌనుకేసరికేసరియౌ

హర్షం   ధృతి   ఔత్సుక్యం, ధృతి

ననగదనరుయీచెలువము యువతీమానసశోషణమై

ధృతి   హర్షం   హర్షం, ధృతి

తనుగొనుమానవులకు నేత్రోత్సవమైనది ॥ఇంతివినవే॥

ఔత్సుక్యం   హర్షము, ధృతి

2. నన్నుతాంగిరొవీనిచూపులు శంబరారితూపులనేతం

దైన్యం   హర్షం   ధృతి

పొన్నరంట్లనేయూరులూరకే పోపొమ్మనజాలు
హర్షం, నిర్వేదం ధృతి
చెన్నవిహారనలరారుపివి చెక్కుటద్దములద్దాలు
ఔత్సుక్యం హర్షం, ధృతి
కన్నెలాడియితనివీనులు శ్రీవర్ణయుగముగదవే
హర్షం దైన్యం ఔత్సుక్యం, ధృతి
పొన్నముయీతనిపొక్కిలి నవ్వులువెన్నెలతేలిచిన్నెల
హర్షం ధృతి హర్షం ధృతి
వన్నెలకన్నమిన్నకరినెన్నవు నెన్నడవెన్నదగినవో
శంక వితర్కం శంక వితర్కం
కన్నరోనేనెటు సన్నుతిసేయుదునే
నిర్వేదం చింత దైన్యం, వితర్కం, శంక
గురునకుపన్నగవరునకు నైననునశమా ॥ఇంతివినవే॥
నిర్వేదం చింత గ్లాని, నిర్వేదం
వితర్కం, శంక

3. వనితపీనిపాంగస్థైనరపములు వజ్రిమణులకేసరిబోలు
హర్షం ఔత్సుక్యం, ధృతి
వినవేయీతడుబంగారేచవిభుడే కాబోలు
దైన్యం ఔత్సుక్యం వితర్కం శంక
వనజనేత్రియిటువంటివాని తనువుగాంచినదేజవరాలు
దైన్యం హర్షం నిర్వేదం ధృతి
కనులుగలిగినందుకుయీ తనిదినదినముజూడవలె
హర్షం ఔత్సుక్యం
వనజోదరిరోనన్నులకోర్కిన్నసవిలుతుని కేళినిమది
దైన్యం, ఆవేగం, ఆర్తి, మోహం

బాలిని నెనయుమనవే యీతనిపై నామనసు
ఔత్సుక్యం, దైన్యం   ఔత్సుక్యం
దగిలియున్నది యీతనిపొందనితనువేమిటికే
హర్షం, ధృతి   నిర్వేదం   శంక
వితర్కం
మోహముఘనమైయున్నది యిక తాళలేనే ॥ఇంతివినవే॥
మోహం, ఔత్సుక్యం   నిర్వేదం, గ్లాని, ఆవేగం
ఆర్తి   చింత, నిర్వేదం

N. B. త్రిప, ఆధ్యానము, ఔత్సుక్యం, పదమంతటా యున్నది.

61. యదుకుల కాంభోజిరాగం, త్రిపుటతాళం.

నాయిక, పరకీయ, విరహోత్కంఠిత, నాయకుడు శఠుడు, విరహవిప్రలంభశృంగారము, కరుణారసము.

దైన్యము, వితర్కము, విషాదము, ఉగ్రత, ఔత్సుక్యము, త్రాసము, గ్లాని, ఆర్తి, ఉన్మాదము, అసూయ, మదము, స్మృతి, చింత, నిర్వేదము, మోహము, ధృతి, వేపథు, ఆలస్యము, పశ్చాత్తాపము, శంక.

పల్లవి. ఎంతని వేడిన చెంత జేరకున్నావు ఇంతకోపమేలరా
దైన్యం, వితర్కం   విషాదం, వితర్కం   ఉగ్రత, వితర్కం, శంక
దైన్యం
అనుప. రంతుకాడ కాంచిరంగ్రిమ్రనికుమార రారాయుడరంగా
దైన్యం   ముదము   ఔత్సుక్యం
యీరాపులేలరా ॥ఎంతవేడిన॥
విషాదం, వితర్కం, శంక,

1. కన్నులువిల్లుకాని ఘనబాణజాలములు
దైన్యం త్రాసము, వేపథు
ఉగ్రత

కరిగినేనిట్లుండగా సామియిన్నాళ్లదాక
గ్లాని, ఆర్తి ఆలస్యం, దైన్యం, వితర్కం

ననుబాసియుండుట నీకెట్లుమదిదోచెరా
ఔత్సుక్యం, మోహం వితర్కం, శంక, విషాదం

నిన్న నేటివారునీకు ప్రియమైనారా
అసూయ, నిర్వేదం మదము, చింత, వితర్కం

సిన్ననపనిలేదు ఆనెలతచేయుమాటలకు ॥ఎంతని॥
పశ్చాత్తాపం, నిర్వేదం అసూయ దైన్యం
వితర్కం విషాదం

2. బలిమినిపిలిపించుక వచ్చినపుడె లెన్సతెలిసెరా
ఉగ్రత, మదము మదము, స్మృతి, విషాదం

నీజాడలువల్లశివలనైతే పలుకేబంగారమా
ఔత్సుక్యం నిర్వేదం, వితర్కం

వన్నెకాడయిపుడుకలనైన నీమాటగడిచినాసటరా
దైన్యం, విషాదం ఔత్సుక్యం, విషాదం, వితర్క

చలముసేయకరారా సామియిక తాళలేనురా ॥ఎంతని॥
ఆలస్యం, ఔత్సుక్యం గ్లాని, చింత, మోహం
దైన్యం ఔత్సుక్యం, విషాదము

3. ఇదివరకునినుబాసి ఘనన్నోబాములజెందితి
స్మృతి, విషాదం గ్లాని, ఆర్తి, త్రాసము, ధృతి

రేమితో చకనుంటిరా సదయరారా

చింత, ఉన్మాదం, ధృతి   ఔత్సుక్యం, దైన్యం

నీమనసారయెప్పటివలెనే జాగుసేయకనేలరా

ముదము, స్మృతి, ధృతి   ఆలస్యం, ఔత్సుకం దైన్యం

ఆదనమునన్నిప్పై ఆశరట్టించెరా

గ్లాని, ముదము   మోహం, ధృతి

మదనావతారనీ మదిరానహతురా ॥ఎంతని॥

ముదము, దైన్యం   నిర్వేదం, ధృతి, విషాదం దైన్యం

62. ధైర్యముకుల కాంభోజిరాగం, త్రిపుటతాళము.

నాయికస్వీయ, విరహోత్కంఠిత, నాయకుడు, పతి

విరహవిప్రలంభశృంగారము, మధురకథావాణి, అనగాఅటహా చతుర, కరుణారసము.

ఔత్సుక్యము, చింత, మోహము, నిర్వేదము, ప్రబోధము, ధృతి, త్రాసము, దైన్యము, ఆర్తి, గ్లాని, అశ్రువులు, స్వేదము, వితర్కము, శంక.

పల్లవి. ఏమాటలాడిన నీమాటలేగాని ఎన్నిజెప్పిన నెదురాడమురా

ఔత్సుకం,   ధృతి   చింత, నిర్వేదం, ధృతి

అనుప. తామరసాక్షినీ వెపుడువత్తువోయని

ఔత్సుక్యం   చింత   వితర్కం, శంక

తలవాకలిల్లుగా నిలచియున్నదిరా ॥ఏమాట॥

నిర్వేదం   నిర్వేదం, చింత, దైన్యం

1. కనుంగొనలకనీరు కాల్వలైపారెరా
 నిర్వేదం, అశ్రువులు   నిర్వేదం, చింత,
కాంతవిరహాగ్నిని కనఁగూడదురా
 ఆర్తి, ఆవేగం   నిర్వేదం, చింత, గ్లాని
నిన్నెడబాసిఁర నిముసమోర్వదురా
 ఔత్సుక్యం,   ఆలస్యము, మోహం, చింత
 ధృతి
వన్నె కాడ యూరి నిలువనరాదురా ॥ఏమాటలాడిన॥
 ఔత్సుకం   దైన్యం, ధృతి
2. మనసుకింపైనసొమ్ము నుదాల్చదురసామి
 విషాదం, మదము   నిర్వేదం, చింత, ధృతి
ఘనమైనవిలువకో కలనుగట్టదురా
 మదము   నిర్వేదం, ధృతి
తనకున్న హారమున కున్నైన లేవదురా
 మదము, వితర్కం   విషాదం, చింత, ధృతి
తనవారితో గూడి తడవాడ వెరచుర ॥ఏమాటలాడిన॥
 మదము   త్రాసము, దైన్యం
3. సొగనుగుబ్బలనున్న ముత్యపుసరులెల్ల
 ఔత్సుక్యం, మదము   మదము
సెగయింపుచెమటచే సున్నమయ్యెనురా
 ఆర్తి, స్వేదం   గ్లాని, చింత, ధృతి
మగువ తగువజూచి మానినిపొందుదలచి
 మదము, దైన్యం   ఔత్సుక్యం, ధృతి
వగకాడ శ్రీరాజగోపాలసుశీల ॥ఏమాటలాడిన॥
 ఔత్సుక్యం   విషాదం, దైన్యం

63. శుద్ధకాంభోజిరాగం, అటతాళము.

నాయిక, పరకీయ, విరహోత్కంఠిత, నాయకుడు, శఠుడు, విరహావిప్రలంభశృంగారము, కరుణారసము.

దైన్యము, స్మృతి, ఆర్తి, విషాదము, నిర్వేదము, గ్లాని, ఆధ్యానము, మోహము, ధృతి, ఆలస్యము, వితర్కము, ఔత్సుక్యము, శంక, ఉగ్రత, చింత, వ్రీడలు.

పల్లవి. ఏటిబ్రతుకమ్మ యికనేటిముచ్చటలు

దైన్యం, స్మృతి నిర్వేదం, వితర్కం

ఆర్తి, విషాదం స్మృతి, శంక

వితర్కం

వకనాటివెతగాదాయెనే ॥ఏటిబ్రతుకమ్మ॥

గ్లాని, ఆధ్యానం, దైన్యం

ఆర్తి,

అనుప. ఈడురాదాయెనని ఏలతనువని చిన్ననాడెల్లచింతించితే ॥ఏటి॥

ఔత్సుక్యం, ఆలస్యం వితర్కం, శంక, అధ్యానము, స్మృతి

నిర్వేదం

1. ఈడువచ్చినవెనుక యేమిపుణ్యమో

విషాదం, ధృతి ఆధ్యానం, వితర్కం

సొగసుకాడాయని వలచితినని

దైన్యం మోహం, ధృతి

వాడునను చేపట్టి వలసివలువనితమిని

ముదము, ధృతి నిర్వేదం, మోహం

రాడాయెననిమదిని చాలా వేసటబడితిని ॥ఏటిబ్రతుకమ్మ॥

ఔత్సుక్యం గ్లాని, ఆర్తి, ధృతి

వితర్కం, శంక

2\. పగలెల్లనేనునీ వగమొగమేజూచుకుని

నిర్వేదం   స్మృతి, దైన్యం, విషాదం

దిగులులేకుండునమ్మా వగనొందిరేయల్ల

ఆర్తి, ధృతి, గ్లాని   విషాదం, ధృతి

చిగురుపానుపుమీద వుసుఃసురందునమ్మా

మోహం, దైన్యం   గ్లాని, విషాదం, ధృతి

మగనిచిత్తమురాని మగువలెట్లోర్తురో

ఔత్సుక్యం, దైన్యం   ఆధ్యానం, నిర్వేదం, వితర్కం, శంక

గగనమైనతపము కడతేరదాయెనేనింక ॥పటిబ్రితు॥

ఉగ్రత, పూజ   నిర్వేదం, వితర్కం, ఆధ్యానం
శకం

3\. నావంటిదానికే నలినాక్షయీపట్ల

దైన్యం, స్మృతి   చింత, నిర్వేదం

దైవమెక్కడయుండునో నీవేనేనేయనుచు

ఆధ్యానం, వితర్కం, శంక   స్మృతి, ముదం, ధృతి

విభుడురాకున్నంత నావిభవమెట్లుండునో

మోహం, ఔత్సుక్యం, వితర్కం   గ్లాని, వితర్కం, శంక

భావమునమామువ్వ గోపాలుతోగూడిన

దైన్యం   ఔత్సుక్యం

యేపొద్దుమరుపు సేయుదునింకనేమి ॥పటిబ్రితుకు॥

నిర్వేదం, స్మృతి   విషాదం, చింత, వితర్కం
ఔత్సుక్యం, శంక

ఆలస్యం

64. ఫరజురాగం, ఆదితాళము.

నాయిక పరకీయ, ప్రౌఢ, విరహోత్కంఠిత, నాయకుడు, శఠుడు, వియోగవిప్రలంభశృంగారము, కరుణారసము.

ఔత్సుక్యము, ఆవేగము, వితర్కము, విషాదము, ముదము, శ్రమ, దైన్యము, శంక, ప్రమాణకములు, వ్రీడ.

పల్లవి. ఏమనెనె నసుప్పులేనే బంగారుబొమ్మ ॥ఏమనెనె॥

వితర్కం, ఔత్సుక్యం, విషాదం, దైన్యం

శంక ఆవేగం

అనుప. మరుగేల దాచకే రామతుపాకుల రాయుడునీతో ॥ఏమనెనె॥

దైన్యం, విషాదం దైన్యం ముదము, శంక

1. మానినిముందుగానా మాటనీవొత్తితివో

ఔత్సుక్యం ఆవేగం శంక

వితర్కం

తానేబల్కరించెనో దయనాపై దగిలి

శంక వితర్కం మోదము

కానుకతనచేత బూనెనో యుందిమ్మని

ఔత్సుక్యం శంక, వితర్కం, విషాదం

యూసతిచ్చెనో నామీద దాసయో చెలియ ॥ఏమనెనె॥

శంక, వితర్కం ప్రమాణకము విషాదం, దైన్యం

2. వనితరో వానిఘాను వచ్చెదననో లేక

దైన్యం అవేగం వితర్కం, శంక

నన్నుతోడితెమ్మనెనో నాప్రాణవిభుడు

దైన్యం, వితర్కం, శంక దైన్యం, విషాదం

నెనరుతో మాటాడనో నేరమెంచెనో లేక
ముదము, వితర్కం, శంక   విషాదం, వితర్కం, శంక
వినిపింపువానిమాట వినముచ్చటయ్యెనే ॥ఏమనెనె॥
ఔత్సుక్యం, దైన్యం, ఆవేగం, ముదము, దైన్యం

3. వేడకతుపాకుల వెంకటకృష్ణుడు
దైన్యం   దైన్యం
గూడేవేళలోనే నోడించితినంట
ఔత్సుక్యం   శ్రమ   విషాదం
నేడాసుద్దులేమైనా నీతో మందలించెనో
వ్రీడ   వితర్కం   విషాదం, వితర్కం, శంక
మోడిగనున్నాడో ముదితరో వినవే ॥ఏమనెనె॥
వితర్కం, శంక   దైన్యం, విషాదం

65. సురంటిరాగం. త్రిపుటతాళం.

నాయిక పరకీయ, విరహోత్కంఠిత, అన్యసంభోగదుఃఖిత, నాయకుడు శఠుడు, విప్రలంభశృంగారము, కరుణారసము, స్మృతి, చింత, గ్లాని, అసూయ, దైన్యము, మోహము. ఆవేగ, నిర్వేదము. శంక, వితర్కము, శ్రమ, విషాదము, ఔత్సుక్యము, రతులు, ఆవేగము, ధృతి, ముదము.

పల్లవి. తలచుకుంటే తాళజాలనే ఆతదానిజన్మమికచాలునే॥
స్మృతి, చింత, గ్లాని, మోహం, అసూయ, నిర్వేదం, దైన్యం
దైన్యం

అనుప. ఎలనావానికిసతమాయెనే కైలాసపతింసురాడాయెనే ॥తలచు॥
దైన్యం   అసూయ   దైన్యం, మోహం, శంక
నిర్వేదం   చింత, విషాదం, వితర్కం

1. మగువప్రేమతో చేరవచ్చెనే ఆనుమానుపుపంటనొక్కిచ్చెనే
అసూయ, ఆవేగం, మోహం, దైన్యం, నిర్వేదం, అసూయ, చింత

సొగసుకెమ్మోవియానవిచ్చెనే వానిచూడచూడగతమిహెచ్చెనే
మోహం విషాదం, ధృతి ఔత్సుక్యం మోహం, ధృతి

బాయరానివలపాయెనే నాపతికింతదయలేకపోయెనే
శ్రమ మోహం ఔత్సుక్యం, దైన్యం, చింత
విషాదం

కాయజునిరాపాయెనే యాకలికివానికిసతమాయెనే ॥తలచు॥
గ్లాని, శ్రమ, మోహం అసూయ, విషాదం, చింత, ధృతి
ఆర్తి

2. దొరలవలపులే!కసతములే అవిదొరికేవితొలినోముఫలములే
మోహం, వితర్కం, శంక ఔత్సుక్యం నిర్వేదం, చింత
ధృతి

తిరుగనేచుటవారిమతములే అవిదెలిపెదనంటేభారతములే
శ్రమ, ఆర్తి, నిర్వేదం, ధృతి, దైన్యం. వితర్కం, నిర్వేదం
చింత

అలిగిరాడేమిసేతునే యమ్మలారనా వలపెటుదాతునే
చింత, విషాదం, వితర్కం, శంక, దైన్యం, మోహం, వితర్కం, విషాదము
శంక

వెందియూదినమెల్లుద్రోతునే ప్రాణవిభునికెన్నికమ్మలువ్రాతునే॥
అసూయ, వితర్కం, శంక, చింత, ఔత్సుక్యం, వితర్కం, శంక, విషాదం
చింత

3. హొయలుమీరినవిరితోటలో మంచియొద్దపైనబంగారుమేడలో
ముదము ఔత్సుక్యం ముదము ఔత్సుక్యం

నయముమీరకైలాసపతి నన్నుగూడెనె యానలినాక్షితిరుగ
ముదము ఔత్సుక్యం రతులు అసూయ
ధృతి

బెండ్లాడనే ॥తలచుకుంటే తాళజాలనే॥
నిర్వేదం, ముదము, దైన్యం
ధృతి

66. నాటకురంజిరాగము, ఆదితాళము.

నాయికస్వీయ, మధ్య, విరహోత్కంఠిత, విరహావిప్రలంభశృంగారము, అద్భుతరసము.

చింత, శంక, వితర్కము, అసూయ, నిర్వేదము, దైన్యము, గ్లాని, హర్షము, రతివిశేషములు.

పల్లవి. పేరుబడమన్నారురంగనికి పెండ్లిసేయుటెన్నటికో తెలియదు॥
దైన్యం, హర్షం　　చింత, శంక, నిర్వేదం, దైన్యం

అనుప. ధరణిధొరలిండ్లనుబుట్టుట పగవారికైనగొరగాదమ్మా ॥పెం॥
హర్షం, వితర్కం　　అసూయ, గ్లాని, నిర్వేదం

1. తల్లిదండ్రులమతిచేకొన్నాళ్ళు తలచుకుతరిజూచుచుకొన్నాళ్ళు
చింత, అసూయ, నిర్వేదం, వితర్కం, హర్షం, చింత, నిర్వేదం
కులధర్మములువిచారించుకో వలెనంచుకొన్నాళ్ళు
హర్షం, అసూయ, వితర్కం,　　హర్షం, నిర్వేదం
అలరుపాయములు పరిమెళపువిసులు విధమాయగా
నిర్వేదం　　అసూయ, వితర్కం, నిర్వేదం
విధిమాయగా యీధరణి పేరుబడమన్నారురంగని ॥పేరు॥
వితర్కం, చింత, శంక, నిర్వేదం

2. మగనిసుఖమెరుగకకొన్నాళ్ళు మరియాదలకొరకై కొన్నాళ్ళు
చింత, అసూయ, శంక　　దైన్యము, శంక, వితర్కం, చింత
నగరివారమనేటిబింకముల నాణెంబులువెదకుచుకొన్నాళ్ళు
చింత, శంక, దైన్యం　　దైన్యం, శంక, వితర్కం, చింత
పొగరుతమకమడవిగాయువెన్నెల పోలికతుదజాలికయ్యెనిది
చింత, హర్షం, గ్లాని, అసూయ　　నిర్వేదం, చింత, అసూయ

3. వచాసుతోఁ చింతోఁచకకొన్నాళ్ళు అనుభవవిధమెరుగకకొన్నాళ్ళు

చింత, శంక, వితర్కం, అసూయ   నిర్వేదం, దైన్యం, విషాదం

సరసముగారతికేళిముచ్చటలు సఖియలచేచాలావినికొన్నాళ్ళు

రతివిశేషములు, నిర్వేదం, చింత   దైన్యం, హర్షం, నిర్వేదం

అపురఆడతనమేపగజేసేదై అలసితినే సొలసితినే ॥వేరు॥

శంక, వితర్కం, అసూయ, చింత, నిర్వేదం, శ్రమ, చింత, గ్లాని, విషాదం

67. రేగుప్తి రాగము, త్రిపుటతాళము.

నాయిక స్వీయ, విరహోత్కంఠిత, నాయకుడు శఠుడు, సఖి పార్శ్వచారిణి, విరహవిప్రలంభశృంగారము, కరుణారసము.

దైన్యము, చింత, ఔత్సుక్యము, ముదము, ధృతి, స్మృతి అసూయ, శ్రమ, విషాదము, వితర్కము, విబోధము, గ్లాని, నిర్వేదము, ఆర్తి, ఆలస్యము, త్రాసము, మోహము, ఆవేగము.

పల్లవి. బోటిరో వానిననుగూర్చి తేనీకు కోటివరహాలైనయిస్తునే ॥బో॥

దైన్యం, చింత, ఔత్సుక్యం   ముదము, దైన్యం, ధృతి

అనుప. సాటిలేనినృపకోటిలో మేటియౌ వెలుగోటిబంగారేచేంద్ర

ఔత్సుక్యం, ధృతి,   దైన్యం

కిరీటిపైమదినాటియున్నది ॥బోటిరో॥

మోహం, ముదము, చింత, ధృతి

1. చిన్ననాడెవాడు నన్నుచేపట్టి మిన్నగానుకలసి మెలసియున్నట్టి,

దైన్యం,   ముదము, చింత, స్మృతి, ధృతి   ముదము

చిన్నెలన్నిజూచి యిపుడుచలపట్టి

ఔత్సుక్యం   గ్లాని, ధృతి

వన్నెలాడివానికెన్నెన్నో బోధించెనే
అసూయ, విషాదం, వితర్కం, దైన్యం
అతడునిన్న దానిగారవించెనే అదినన్నుమించెనే వలపించెనే
అసూయ, చింత, ధృతి   అసూయ, ధృతి   శ్రమ, విషాదం
నన్ను తాంగెరగామేమిసేయుదునే ఇకయెన్నటికినాసామినిబిగి
దైన్యం, వితర్కం, విషాదం, చింత   ఆలస్యం, వితర్కం, శంక
కౌగిటికిడాయుదునే ఒకసారినాని కన్నెనీవన్నిటనునేర్పరి
ఔత్సుక్యం, విషాదం, నిర్వేదం   ముదము, దైన్యం, ధృతి
లెన్ననీకునసాధ్యమేమున్నదే యామన్నెధారతో విన్నపముజేసి
వితర్కం, శ్రమ, శంక, దైన్యం   నిర్వేదం, దైన్యం, ముదము
యీరాత్రి రి ॥బోటిరో॥
ఔత్సుక్యం, దైన్యం

2. ఎమ్మెకాడువచ్చుననినిదురలేక యెదురుజూచివేసారితియుండాక
దైన్యం, ధృతి, స్మృతి, విబోధం   ముదము, ధృతి, శ్రమ, దైన్యం.
అమ్మజెల్లాచలువవెన్నెలకాకలాయె
దైన్యం, విషాదం, అగ్ని, ఆవేగం
నింకనిముషమైననోర్వజాలనే
ఆలస్యం, ఔత్సుక్యం, విషాదం, ధృతి
జాలంబులేలనే యికతాళలేనే సమ్మదమునగూర్పనిదిభారమా
ఆలస్యం, వితర్కం, మోహం, ఆర్తి, ముదము, దైన్యం, శ్రమ, వితర్కం
యీతుమ్మెదలనాదము మరిమరివినగనాతరమా వకసారికేని
ఔత్సుక్యం   నిర్వేదం, గ్లాని, వితర్కం   దైన్యం
తెమ్మెరలరథముగా విరులుశరమ్ములును శుకసంతతులును
నిర్వేదం   ఔత్సుక్యం   అసూయ

సైన్యములై నను గెల్వ నాపై కమ్మవిలుతుకుదాడి వెడలెను ॥బో॥
త్రాసము, విషాదం అసూయ, ఆవేగము, ధృతి, విషాదం, చింత, త్రాసం

3. మదిరాక్షిరో బంగారే చేంద్రుడు డాసి దానిమాటలు నిజముజేసి
దైన్యం, ఔత్సుక్యం, చింత అసూయ, ధృతి, విషాదం
అవభావమున న్నెడబాసి నదిమొదలుకొని భుజియించ
ఔత్సుక్యం, చింత దైన్యం, అసూయ
దోచదాయెన మరులదనమాయెనే యికతాళలేనే
స్మృతి, నిర్వేదం మోహం, గ్లాని అలస్యం, శ్రమ, విషాదం
సుదతిరో నామనవిచేకొనవే యిక్కనైన వేడుకలాదవగా
దైన్యం, ముదము ఆవేగం, ముదము, దైన్యం
నన్నేలుకొమ్మనవే వాకసారివాని పెదవితేనెయానిపైకొని
ఔత్సుక్యం, దైన్యం దైన్యం, అలస్యం, ఔత్సుక్యం, ఆవేగం
కొదుమచనుగవగదియనెదనెద నదిమిమదనకదనమున
ఔత్సుక్యం, దైన్యం మోహం, దైన్యం
నుపరతి గదియకను మదినితమినిలువదు ॥బోటిరో॥
రతులు, విషాదం, చింత మోహం, ధృతి, విషాదం, చింత, నిర్వేదం

68. ముఖారిరాగం, చాపుతాళము.

నాయికలక్షిత, సఖిభావము, పార్శ్వచారిణి, ఈర్ష్యామానవిప్రలంభశృంగారము, కరుణారసము.

ఔత్సుక్యము, అవహిత్థ, వితర్కము, శంక, ఆవేగము, శ్రమ, ముదము, స్మృతి, మోహం, దైన్యము.

పల్లవి॰ చూడుడీజోడద్దములపైని సన్నంపుచుక్కలుగనుపించెనే
ఔత్సుక్యం అవహిత్థ, శంక, వితర్కం, ఆవేగము

అనుప. వేడుకమదనసంగరమున నలసినజాడవలెనున్నది జవ్వనివేడ్క
రతులు, ముదము, శ్రమ, స్మృతి, ధృతి, ముదము, వితర్కం, అవహిత్థ, శంక

1. జక్కనపిట్టల చందమామకూన
ఔత్సుక్యం
లెక్కనవగజూచితే చొక్కంపుబంగారు
ముదము ముదము
కుండలపై కెంపు చెక్కినట్లుగనున్నదే జవ్వనివేడ్క ॥చూ॥
ఔత్సుక్యం, అవహిత్థ, ధృతి. శంక, వితర్కం, దైన్యం

2. మిక్కిలిచీకటిని చిక్కబడినచందమామను గ్రమ్మటజూచితే
ఔత్సుక్యం, శ్రమ, ముదము, వితర్కం, శంక, అవహిత్థ
మక్కువతమ్మిపై ముసరినగండు
ముదము ఆవేగం
తుమ్మెదగుంపువలెనున్నదే జవ్వనివేడ్క ॥చూ॥
అవహిత్థ, వితర్కం, శంక దైన్యం

3. మట్టుపల్లిసామి పగడంపుపై కెంపు చెట్టునవగజూచితే
ఔత్సుక్యం అవహిత్థ, శంక, వితర్కం
గుట్టుగయూరేయి మదనభండారము కొల్లలైనట్లున్నదే
అవహిత్థ ఔత్సుక్యం శంక, వితర్కం
జవ్వనివేడ్క ॥చూడుడీ॥
మోహం, దైన్యం

69. బేగడరాగం, చాపుతాళము.

నాయికపరకీయ, ప్రౌఢ, సురతప్రియ, నాయకుడు ఉపపతి, విరహావిప్రలంభశృంగారము, శృంగారరసము.

ఔత్సుక్యము, ఆవేగము, దైన్యము, మోహము, ఉగ్రత, శంక, వితర్కము, విషాదము, అమర్షము, స్మృతి, ధృతి, మతి.

పల్లవి. చెరగుమాసియున్నానని యోచనసేయవద్దుర సామి॥

అమర్షం, ఔత్సుక్యం, శంక, వితర్కం, దైన్యం, మోహం, ఆవేగం, ఉగ్రత

అనుప. ధోరయానా మువ్వగోపాలపరసతులకు దోసమెన్నడు లేదురా

దైన్యం, ఔత్సుక్యం, దైన్యం ఉగ్రత, స్మృతి, ధృతి,

1. సరసపురమ్మని చాలా నేవేడితే శంకపడేవేమిరా

ఔత్సుక్యం దైన్యం శంక, వితర్కం, విషాదం, ఆవేగం

అరసికులతప్పు శాస్త్రములు నిజ మనుచు నమ్మవద్దురా

దైన్యం విషాదం మతి, ఉగ్రత

దురుసుగ నేనీ వద్దికి వచ్చితే దూరమరిగేవేమిరా

విషాదం దైన్యం శంక, అమర్షం, వితర్కం, విషాదం

వలపుమీరగ ఆ వారనుండి నన్నంటక మొక్కుమొద్దైనయివ్వరా

మోహం దైన్యం ఔత్సుక్యం, విషాదం, దైన్యం

నన్నంటక నాసామి ॥చెరగుమాసి॥

దైన్యం

2. సదయానాపైయ్యెడ తొలగించి నీయెద చనుమొనలనుగ్రమ్మెద

ఔత్సుక్యం విషాదం మతి, ధృతి

వదిగిమేనంటక నీదుతియ్యనిమోవి యొసంగనానేదను

ఔత్సుక్యం విషాదం, మోహం, మతి, ధృతి

మదనజనక అందుండినీ మొనపంట మడుపులందీయుదునా

ఔత్సుక్యం మతి, వితర్కం, శంక, దైన్యం

యేపగనైనా ముందు వెనుక జూతురా నాసామి ॥చెరగు॥

ఔత్సుక్యం, శంక, వితర్కం, దైన్యం

3. తన్నుతానెరుగక దొలగుటయానట్టి తప్పేమిమనులేలరా
స్మృతి, ఉగ్రత, అమర్షం, ఉగ్రత, మతి, శంక, వితర్కం
వన్నెలాడులకిది సహజగుణంబని వాతఁయువిన వేమిరా
దైన్యం స్మృతి, ధృతి, మతి, దైన్యం, శంక, వితర్కం
నిన్న మొన్న యోమువ్వగోపాల నీవింకయుదిపినరా
ఔత్సుక్యం దైన్యం, విషాదం
ఇన్నాళ్ళవలెగాదురా నేటిసుఖమెఱిగితె
స్మృతి, విషాదం మోహం, మతి
మఱవవురా నాసామీ
ఉగ్రత, ధృతి దైన్యం

70. భైరవిరాగం, చాపుతాళము.

నాయికపరకీయ, నవోఢ, నాయకుడు, దక్షిణుడు, ప్రోత్సాహదూతి. సఖి, పార్శ్వచారిణి, భయానకరసము, భయస్థాయి, ఆలస్యము, ధృతి, హర్షము, గర్వము, త్రాసము, చింత, అవహిత్థ, దైన్యము, శంక, వితర్కం.

పల్లవి. జాడగజూచిన నాటికేగాదా దండించబోయ్యేరమ్మీవారలు
ఆలస్యము, హర్షం, ధృతి గర్వము, త్రాసము, దైన్యం
అనుప. అడదానిమనస్సేమని దెలిసేరు
అవహిత్థ శంక, వితర్కం, దైన్యం
అతివరో వచ్చి పువ్వులువేసుకోవే
హర్షం దైన్యం
1. జంటగత్తెనావంటిదినీకుండగ ఇంటివారునన్నే బుజ్జేసెదరు
గర్వం, ధృతి త్రాసము, చింత

ఒంటిపాటునవాడంటవచ్చినవేళకంటె సుంకముకనకుంటెబింకము

హర్షం, అవహిత్థ, ఆలస్యం త్రాసము, ధృతి, విషాదం

2. లంకాద్వీపమువంటి సంకేతస్థలమమరే

హర్షం, ధృతి గర్వం

బింకముజేసేవు బోటిరోనీవు

త్రాసము, శంక, దైన్యం

ఇంకాదిటవులేక యెందుకువెరచేవు

చింత, అవహిత్థ, శంక, వితర్కము, త్రాసము

రంకాడనేర్చినది బొంకాడనేరదే

గర్వం, అవహిత్థ, శంక

3. మగనికన్నదొంగ మగనిపొందేమేలు

ధృతి హర్షం, ధృతి

వగకాడుమువ్వగోపాలుడుతాను

దైన్యం, హర్షం

తగినవారిమనసు తనివిదీర్చేవాడు

హర్షం, మోహం, ధృతి

మగువరోయింకదిగులొందనేల ॥జా॥

దైన్యం, త్రాసం, శంక, దైన్యం, చింత, వితర్కం

N. B. నవోఢ అనగా : 1 లజ్జాభయ పరాధీనయగునది : అనగా, సిగ్గుయందు భయమందు మిక్కిలి అధీనమైన స్త్రీ డగలది.

2. లజ్జచేతను భయముచేతను పరాధీనమైన సురతముగలది నవోఢ యనబడును.

71. సావేరిరాగము, త్రిపుటతాళము.

నాయిక పరకీయ, సాహసిక ప్రౌఢ, అయోగవిప్రలంభశృంగారము, కరుణారసము.

దైన్యము, అమర్షము, నిర్వేదము, ఔత్సుక్యము, ధృతి, విషాదము, అసూయ, మతి, చింత, మోహము, ఉగ్రత, శంక, వితర్కము.

పల్లవి. తరుణిరో నన్నాడదాని జేసినవిధికి తగలకపోదే నాయుసురు
దైన్యం, అమర్షం నిర్వేదం ఉగ్రత, ధృతి, విషాదం

అనుప. మరుకేళిలోపల మనసివ్వనేరని
ఔత్సుక్యం నిర్వేదం, మోహం
మగనితో ననుగూర్చనే మాయజేసెనే ॥తరుణి॥
అసూయ, అమర్షం, ధృతి చింత, విషాదం

1. మగువా పాపపుబ్రహ్మ మగవాడుగాపున మనసు తెలియదాయనే
దైన్యం, అసూయ, అమర్షం, ధృతి నిర్వేదం, చింత, దైన్యం
అగణితముగ నేమగవాడనైతే వానిబిగువెట్టిదోచుతునే
ఉగ్రత, ఔత్సుక్యం, మతి, ధృతి, ఉగ్రత, నిర్వేదం, ధృతి, మోహం
నేమిసేతునే ॥తరుణి॥
విషాదం, చింత, దైన్యం

2. అమ్మలక్కలుగూడి ఆడుకోనేటికే అతివరో నేగోలనా
దైన్యం విషాదం, చింత నిర్వేదం, శంక, వితర్కం
యిమ్మగముమ్మాటికి నసినమువ్వగోపాలుని నమ్మి తెగించెదనే
మతి, హర్షం ఔత్సుక్యం ఉగ్రత, ధృతి
ఇలుదాటెదనే ॥తరుణిరో॥
చింత, విషాదం

72. తోడిరాగము, రూపకతాళము.

నాయికస్వీయ, ఉత్తమ, నాయకుడు, దృష్టుడు, సఖిశిక్షాస్వభావముగలపార్శ్వచారిణి, కరుణారసము, సంభోగశృంగారము, దైన్యము, వితర్కము, ఔత్సుక్యము, హర్షము, శంక, స్మృతి, మోహం, రతివిశేషములు, ఆవేగము, ఆలస్యము.

పల్లవి. తగదుపోపొమ్మన నాతరమాఓయమ్మా ॥తగదుపోపొమ్మన॥
దైన్యం, వితర్కం   శంక, దైన్యం

అనుప. మగువరోరాజగోపాలదేవుని ॥తగదుపోపొమ్మన॥
ఔత్సుక్యం, దైన్యం

1. వడిగవాడిందువచ్చి వద్దజేరిముద్దుబెట్ట
ఆవేగం   మోహం, హర్షం
తడవేలవిడెమిమ్మని తాసారెకునను వేడిన ॥తగదు॥
ఆలస్యం, ఔత్సుక్యం   దైన్యం, వితర్కం

2. సరసములాడుచునాడు చక్కనిచెక్కులునిమురుచు
ఔత్సుక్యం, స్మృతి   ఔత్సుక్యం, హర్షం
గుసకుచములగోరులుంచి కొమ్మానీపుణ్యమనిన ॥తగదు॥
మోహం, హర్షం   దైన్యం, శంక, వితర్కం

3. మనసిజకేళినిగూడి నమువ్వగోపాలసామి
రతివిశేషములు, హర్షం   దైన్యం
గలసినచందాన ముదితసన్నేలుమనిన
స్మృతి, హర్షం   ఔత్సుక్యం, శంక, వితర్కం

73. భైరవిరాగం, చాపుతాళము.

నాయికపరకీయ, ప్రౌఢ, అనుశయాన, నాయకుడుఅనుకూలుడు, కరుణారసము.

దైన్యము, చింత, మోహము, వితర్కము, ఔత్సుక్యము, ధృతి, ఉగ్రత, విషాదము అవహిత్థ, గ్లాని, ముదము, త్రాసము, స్మృతి.

పల్లవి. బొట్టుగట్టినవానింటికి పోయివచ్చెదసామి బొట్టుగట్టి

దైన్యం   చింత, దైన్యం

అనుప. పుట్టినింటనేయుండుట సతులకుపొసగునా వేణుగోపాల॥

ముదము, దైన్యం   చింత, వితర్కం   దైన్యం

1. చెలియలి పెండ్లికి తిరుగవచ్చెద నెందినములలోనేను

దైన్యం,   ధృతి   ఔత్సుక్యం, ధృతి

చెలిమియుంతేలోమరువకయుండుమీ చెలువుడనీమదిలోను

దైన్యం, ధృతి, చింత   ఔత్సుక్యం

కలుగజేసినసకవడి దైవము కులభామలకెల్లను

గ్లాని, ఉగ్రత, బ్రహ్మరింప   చింత, విషాదం, అవహిత్థ, ధృతి

నిలువరముగనీదయయుండుండితే నీసొమ్మెగాదా

దైన్యం, వితర్కం   ధృతి, దైన్యం, వితర్కం

యీమేను ॥బొట్టుగట్టినవానింటికి

ముదము, దైన్యం

2. తిరునాళ్ళనుచు నీవైనాయొకపరి యుండాకారారాదా

అవహిత్థ, దైన్యం   ఔత్సుక్యం, వితర్కం, దైన్యం

గురుతుజూచుచుండుదు నీవేలివుంగరమైనాయీరా

స్మృతి, ముదము   ఔత్సుక్యం, వితర్కం, దైన్యం

విరహామోర్వలేనంటివిపరా ఇరువురకుసరిపోరా

మోహం విషాదం వితర్కం,   ఉగ్రత, చింత

మరిమరిసెలవిమ్మనియడిగితేనా మాటలుచెవినిబట్టవు
ఔత్సుక్యం, దైన్యం దైన్యం విషాదం ధృతి ఉగ్రత

ఓగినాసామి॥
దైన్యం

3. కోకిలాకసారితిరెగదాయిక గొబ్బనసెలవియ్యరాదా
మోహం, ధృతి, ముదము దైన్యం వితర్కం

శౌరివేణుగోపాలతిరుగా చలపోరుటమరియాదా
దైన్యం ధృతి ఉగ్రత, గ్లాని, వితర్కం, దైన్యం

వారువీరుమనజాడలుజూచితె ఏరామోసముగాదా
అవహిత్థ, ఉగ్రత, వితర్కం, త్రాసము

ఏరదింకనేనేమిసేయుదు దేవుడలిగెను మనమీద ॥బొట్టుగట్టిన॥
గ్లాని, వితర్కం, మోహం విషాదం, చింత, ధృతి

74. అఠాణారాగం త్రిపుటతాళము.

నాయిక, సామాన్య, అన్యసంభోగదుఃఖిత, కనిష్ఠ, నాయకుడు శఠుడు, ఈర్ష్యామానవిప్రలంభశృంగారము, అద్భుతరసము, రౌద్రరసము, అసూయ, అమర్షము, వితర్కము, వ్రీడ, దైన్యము, శంక, హర్షము, మోహము, చింత, జడత, గ్లాని, మూర్ఛ, పశ్చాత్తాపము, ధృతి.

పల్లవి. మదమతిబెట్టిన మందులోనతగిలి సదయుఁడునన్నింత
అసూయ, అమర్షం, వితర్కం. ధృతి. దైన్యం, వితర్కం

చౌకజేసెనట ॥మదవతి॥
దైన్యం, వితర్కం శంక

అనుప. ఇదియేటిసద్ది గోపాలునకు యెవరుజెప్పినబుద్ధి ॥మదవతి॥
వితర్కం, అమర్షం, దైన్యం, అసూయ, దైన్యం వితర్కం, శంక దైన్యం

1. నన్నువంచనజేసి నన్నుతాంగిపైని కన్నువేసినాడట
దైన్యం అసూయ హర్షం, వితర్కం
దానితోటిచిన్నెలుజేసినాడట *అలదానిగూడి
అసూయ, మోహం, వితర్కం, ధృతి, అసూయ
చిన్నిచనులపైని క్రొన్నెలవంకలు మిన్నగసవరించి
వ్రీడ అసూయ హర్షం
మెచ్చుకొన్నాడట ॥మదవతిబెట్టినమందు॥
అసూయ, హర్షం, దైన్యం చింత, వితర్కం

2. వలచిఅలదాని వలలోజిక్కుకొని చెలియకుదక్కెనట
మోహం, అసూయ, ధృతి, మోహం, అసూయ, అమర్షం, శంక, వితర్కం
దానిమాయలకుసాక్షినాడట దానినొసలతిలకముకొన
అసూయ, చింత, మూర్ఛ, గ్లాని అసూయ, చింత
గోరదిద్దిచెక్కిలినొక్కి మొలకనవ్వులమోముతో ముద్దులాడెనట
హర్షం వ్రీడ హర్షం మోహం, ధృతి, వితర్కం, శంక

3. ఎలమిశ్రీశైలనిలయుడు సఖుడగుచు వెలసినమువ్వగో
దైన్యం హర్షం చింత
పాలుడుయింతటివాడాట తెలియనైతినెపుడు
జడత, వితర్కం, శంక, పశ్చాత్తాపం, విషాదం
నన్నురతులవలచియున్నదిమొదలు విలపించినారాలా
రతులు, మోహం, ధృతి గ్లాని, వితర్కం, శంక
వెలదికింటికేవేళ వెళ్ళుచున్నాడట బొట్టుగట్టిన ॥మదవతి॥
అసూయ, దైన్యం, చింత, ధృతి, శంక, చింత, వితర్కం

75. తోడిరాగము రూపకతాళము.

నాయిక పరకీయ, ప్రౌఢ, అనుశయాన, నాయకుడు శఠుడు, శృంగారరసము.

దైన్యము, అవహిత్థ, విషాదము, మోహము, హర్షము, మాయలు

పల్లవి. ముద్దుపెట్టిపోయినాడే మోహనాంగిరో నాకొక ॥ముద్దు॥
దైన్యం   విషాదం, హర్షం
అనుప. సద్దుసేయవద్దనుచు సైగజేయుచు నాకొక ॥ముద్దుపెట్టి॥
అవహిత్థ   దైన్యం   హర్షం

1. టక్కులొల్కు వాడునాడు పక్కలో జేరి వలపెక్కగగోరి
మాయలు   హర్షం   మోహం
చెక్కులోన చెక్కుజేర్చి మొక్కివేడుచు నాకొక ॥ముద్దు॥
హర్షం, దైన్యం   దైన్యం విషాదం దైన్యం.

2. కప్పురంపువిడెమిచ్చి కొప్పుముట్టి తలత్రిప్పగతట్టి
హర్షం   హర్షం   విషాదం
సత్యవేణియవరితోడ చెప్పవద్దని నాకొక ॥ముద్దు॥
దైన్యం,   అవహిత్థ, దైన్యం విషాదము

76. ఆనందభైరవిరాగం త్రిపుటతాళము.

నాయికపరకీయ, ప్రౌఢ, నాయకుడు ఉపపతి, అయోగవిప్రలంభ శృంగారము, భయానకరసము, భయానకరసము, పదమంతటా యున్నది.

దైన్యము, త్రాసము, మోహము, విషాదము, శంక, చింత, హర్షము, స్మృతి. ప్రబోధ, ఆలస్యము, వితర్కము, అమర్షము, గ్లాని, శ్రమ, ఔత్సుక్యము, చక్షుప్రీతి, ఉగ్రత, అసూయ, ధృతి, రోషం.

పల్లవి. రేపువత్తువుగాని పోరా నేటికితాళి ॥రేపువత్తువుగాని॥
అయోగవిప్రలంభం, దైన్యం, త్రాసము, దైన్యం దైన్యం, హర్షం
అనుప. ప్రొద్దుపోతిరానా సామిమువ్వగోపాల ॥రేపువత్తువుగాని॥
దైన్యల మోహం   విషాదం, దైన్యం

1. రాతిరిపగలొక్కటిసి నన్నురమ్మంటే

మోహం, త్రాసము, విషాదం, వితర్కం

మాయింటివారు మూతులుత్రిప్పేరు

దైన్యం, త్రాసము, అసూయ

మున్నవచ్చితివని వాదేలతడవాయె

స్మృతి, హర్షం, వితర్కం, ఆలస్యం, అమర్షం

నన్నునేటికితాళి ॥రేపువత్తువని॥

అమర్షం, ఉగ్రత, దైన్యం

2. మానినాడేననుసూడితివి మరుకేళిగలసిమెచ్చితివి

స్మృతి, ఔత్సుక్యం, ధృతి, హర్షం, మోహం, ధృతి

మరియాదగలిగిన దొరబిడ్డవైతే తెరచిచూడరా

హర్షం, ధృతి, వితర్కం శంక, త్రాసము, దైన్యం.

తలుపు తూర్పుతెల్లవారెర ॥రేపువత్తువుగాని॥

శంక, వితర్కం, ప్రబోధ, దైన్యం

3. రాపుసేయకునాతోపోరా నన్నేంతినేలిన

ఆలస్యము, అమర్షం, వితర్కం, హర్షం, ధృతి

మువ్వగోపాల కోపగించిపోయేవు

దైన్యం రోషం, వితర్కం, దైన్యం

కొన్నినాళ్లాయెనీవు తాపమునచవేరా

ఆలస్యం, వితర్కం, శంక, స్మృతి, గ్లాని, శ్రమ, వితర్కం, శంక

ఆలస్యం, ఔత్సుక్యం, దైన్యం

దయతోగలసిపోరా ॥రేపువత్తువుగాని॥

ఔత్సుక్యం, మోహం, విషాదం, దైన్యం

77. కేదారరాగం, రూపకతాళము.

నాయికసామాన్య ప్రౌఢ, మధ్యమ, వక్రోక్తిగర్విత, శృంగారము, అద్భుతరసము.

గర్వము, వితర్కము, ధృతి, విషాదము, అసూయ, సుప్తి, ఔత్సుక్యము, దైన్యము, హర్షము, నిర్వేదం, శంక.

పల్లవి॥ రమ్మనవేసముఖాన రాయభారమేలే॥ రమ్మనవే॥
ఔత్సుక్యం, గర్వం వితర్కం, దైన్యం

అనుప. కమ్మవిల్తునిగన్న చక్కనిమువ్వగోపాలుని ॥రమ్మనవే॥
హర్షం, ఔత్సుక్యం, విషాదం

1. స్వాగసుజేసుకవచ్చి సుదతులందరుజూడ
గర్వం, దైన్యం హర్షం, వితర్కం
వగలుజేసితల వాకిటనిలచి తెగనాడేవిధమేమో
హర్షం, ఔత్సుక్యం, దైన్యం, వితర్కం, శంక, ధృతి
దినదినముక్రొత్తలాయె ఇగురుబోణిరో వచ్చి
అద్భుతం, ఔత్సుక్యం విషాదం, దైన్యం
యెంతసేపాయెనో ॥రమ్మనవేసముఖాన॥
ఆలస్యం, వితర్కం, నిర్వేదం, దైన్యం
విషాదం, దైన్యం

2. యిరవందనిన్నమా యింటివరకువచ్చి
ఔత్సుక్యం విషాదం, నిర్వేదం
తిరుగవేంచేసెనట సరిప్రొద్దువేళ
వితర్కం, విషాదం, హర్షం, నిర్వేదం
విరిబోణులెవ్వరో వేళగాదనిరట
అసూయ, శంక, వితర్కం, సుప్తి, వితర్కం, విషాదం

తరుణీరో మేమంత ధీరలమా మాభాగ్యమె ॥రమ్మనవే॥

విషాదం, నిర్వేదం, వితర్కం, గర్వం, దైన్యం, విషాదం, వితర్కం

8. రామరో తానొక్కడు రాలేదో పోలేదో

విషాదం, నిర్వేదం, దైన్యం వితర్కం, శంక

కాముకేళినిసన్ను కలయలేదో

రతులు, విషాదం వితర్కం, ధృతి, హర్షం

ఏమేసందాక ఎదురుగారావలెనో

విషాదం గర్వము, వితర్కం, దైన్యం

మాముద్దుగోపాలుడు మనసుశోధించెనేమో ॥రమ్మ॥

ఔత్సుక్యం విషాదం, నిర్వేదం, వితర్కం, శంక

78. మొదుకుల కాంభోజిరాగం,! ఆటతాళము.

నాయిక స్వీయ, అజ్ఞాతయౌవన, నాయకుడు, అనుకూలుఁడు, సంభోగశృంగారము, అద్భుతరసము.

హర్షము, శంక, దైన్యము, త్రాసము, వ్రీడ, ఉగ్రత, వితర్కము, ధృతి, అవహిత్థ, మోహము, వితర్కము, అసూయ, అమర్షము.

పల్లవి. సుదతులందరునీకు శోభనమనియంటే అదిఏమొఅనుకొంటినే॥

హర్షం, దైన్యం శంక, ధృతి శంక, వితర్కం, దైన్యం,

అనుప. సదయుఁడుశయ్యపై చక్కగబవ్వళింప పదపదమనివాని

దైన్యం, హర్షం, దైన్యం, వ్రీడ, ఉగ్రత

పక్కకుబంపిరి ॥సుదతులందరు॥

త్రాసము దైన్యం

1. చెలియరో శయ్యపై నిలువసిగ్గనేను యూరకేనిలుచుంటినే

దైన్యం వ్రీడ దైన్యం అవహిత్థ, ధృతి

చెలువుడుపిలచిన బలుకతలవంచి పలుకకూరకుంటినే

హర్షం, దైన్యం, వ్రీడ అవహిత్థ, దైన్యం,

కలకంఠిముంజెయ్యి కలియబట్టితన తొడలపై జేర్చి

హర్షం, ఉగ్రత, ధృతి, ధృతి

చక్కలిగింతబెట్టెనే ॥సుదతులందరు॥

వ్రీడ త్రాసము, శంక

2. ముద్దులగుమ్మనీమోమెత్తి యొకసారి

హర్షం వ్రీడ

ముద్దివ్వమని వేడెనే సద్దుసేయక మన మిద్దరిలోపల

శంక, మోహం, దైన్యం దైన్యం, హర్షం,

సిగ్గెందుకనిబల్కెనే వద్దికగలమంచి బిగిగలనామనసు

వ్రీడ శంక వితర్కము హర్షం ఉగ్రత, ధృతి,

తద్దయునరగించి తాకౌగలించెనే ॥సుదతులందరు॥

అవహిత్థ, హర్షం త్రాసము, దైన్యం

3. తెల్లనాకుమడుపులుపంటనొక్కి యెంగిలిజేసియందిచ్చెనే

హర్షం, ఉగ్రత అవహిత్థ, అసూయ, శంక

పలుమారుపెదవి యెంగిలిజేసి యాపైనపలువరుసనాటించెనే

ఉగ్రత, హర్షం మోహం, అసూయ, శంక

నెలకూనవంటినానెన్నుదురుటద్దములపైచెక్కిళ్లముద్దాడిగరచెనే

వ్రీడ హర్షం, దైన్యం ఉగ్రత త్రాసము, దైన్యం

4. పయ్యెదదొలంగించి పట్టురవికముడి సయ్యాసపడలించెనే

హర్షం, అవహిత్థ, వ్రీడ, శంక

కుయ్యాలింపక చిన్ని కుచముల పైగంధ మయ్యయోయనబూసెనే
ఉగ్రిత ధృతి   మోహం,   త్రాసము, శంక, విషాదం
తియ్యనిమాటల తేనెలుజారగ వయ్యారముగ
హర్షం,   హర్షం   గర్వము,
నెల వంకలుసొంపానే ॥సుదతులందరు॥
వ్రీడ శంక, దైన్యం,

5. పడతిరో నేజేయు పనులుతోచక తడబడుచున్నారకుండగా
దైన్యం శంక,   జడత   విస్మయము, ధృతి
నడుమునిమిరిపోక ముడివదలించిన యొడలిపైకళలంటుచు
త్రాసము,   వ్రీడ   అవహిత్థ, హర్షం,
తొడ తొడలించి చన్నోయిబట్టియా పడుచుతనపు
వ్రీడ   ధృతి ఉగ్రత అమర్షం, ఉగ్రత అమర్షం
కొంటుపనులేమోజేసెనే ॥సుదతులందరు॥
అసూయ శంక వితర్కం విషాదం గర్వ త్రాసము దైన్యం,

6. పల్లవపదశాన పల్లెలోనాడల్లా గిరిజామనోహరుని
హర్షం   స్మృతి   హర్షం దైన్యం
తెల్లమాకీర్తి శోభిల్లగ నిల్పినఅల్లరామకృష్ణుని
దైన్యం హర్షం   ధృతి. స్మృతి, దైన్యం
చల్లనిదయచేత నెల్లవేళనుబ్రోచే అల్లశంకరుడునా
హర్షం, దైన్యం   ధృతి   స్మృతి, దైన్యం
యుల్లముగరగించెనే ॥సుదతులందరునీకు॥
మోహం, ధృతిన, దైన్యం

79. సావేరిరాగం, త్రిపుటతాళము.

నాయిక స్వీయ, అంకురితయౌవనయగుముగ్ధ సఖిపార్శ్వచారిణి అద్భుతరసము సంచారీలు హర్షము, ధృతి, మోహం.

పల్లవి. సరసిజాననగుబ్బ చనులతీరుజూడ
సరవితో చక్రవర్తులునుండెను.

హర్షము, మోహం, ధృతి

1. సొలపుమీర కనుబొమలుమోముసవ్వు అలనూగారుచూడ
అంగానుకు అలరుచు ధర్మజార్జునకృష్ణసం
కలితమాభారతకథవలెనుండెను.

2. రమణీయమగుఅధ రముకురులూరుూలు గమనరేఖలు
జూడ కామినికిరమణపాటలనీల రంభగజాదులనమరి
శ్రీరాముసైన్యమువలెనుండెను.

3. ఘోరపుమేనునేత్రయుగముమాటలుజూడ ధరణిలో
శ్రీవెంకటధన్యురాణికినిబురుణింప గాంగేయపుండరీక
శుకాదుల కరణిశ్రీభాగవతకథవలెనుండెను.
హర్షము, ధృతి, మోహం, పదమంతటాయున్నది.
యీపదముతాత్పర్యమేమనగా:—

చెలికత్తెయలచే సూచింపబడ్డ అవయవస్పష్టవలక్షణములుగల
దిగాన ఇదిఅంకురిత యవ్వనయగు ముగ్ధయనబడును.

గుండ్రనైన చన్నులయొక్క అందముచూడగా:—

చక్రవర్తులవలె హరిశ్చంద్రాదులయ్న రాజులవలెనున్నది.

అనగా చక్రవర్తియనిచెప్పినపుడు భూచక్రము గుండ్రనగనుక
అటువలె చన్నులుగుండ్రముగానున్నవి.

1 ధర్మరాజు=ధర్మరాజు అర్జున=అర్జునుడు కృష్ణ=ద్రౌపది	వీరితోటి సంకలితమా=ఒప్పచుండే భారతక థవలె=భారతమందైన కథవలెవుండెను.

రెండవఅర్థమందు.

ధర్మ=విండ్లు రాజు=చంద్రుడు; అర్జున=తెలుపు; కృష్ణ=నలుపు; ధనస్సువంటి= కనుబొమ్మలున్ను; చంద్రునివంటి=ముఖమున్ను తెల్లని= నవ్వున్ను; నల్లని=నూగారున్ను; గలది.

2 పాటల=పాటలుడు
నీల=నీలుడు
రంభ =రంభుడు
గజ=గజుడు
} గూడిన శ్రీరాములవారి సైన్యమువలె నున్నది.

రెండవఅర్థము

పాటల=మెరుపుఅనగా మెరిసినది అధరోష్టము.

నీల=నలుపుఅనగా నల్లనివి కురులు.

రంభ=అరటిస్థంభములనగా అరటిస్థంభములవంటితొడలు.

గజ=యేనుగుఅనగా యేనుగునడకలవంటి నడకలుగలది.

3. గాంగేయ=తాటిచెట్టు; తాటిచెట్టుధ్వజముగా గలవాడు గంగ కుమారుడు భీష్ములవారు.

పుండరీక=తపోధనుడైన పుండరీకమహాముని.

శుకుడు=పరమతాపసుడైన శ్రీశుకులు.

వీరివలెనే

శ్రీభాగవతమైన కధవలెనున్నది అనగా

రెండవఅర్థము.

గాంగేయ=బంగారమువంటి శరీరమున్ను

పుండరీక=పద్మము తామర రేకులవంటినేత్రములున్ను

శుక=చిలుక చిలుకవంటి పలుకులున్ను గలది.

౪౦. సురటురాగం, ఆదితాళము.

నాయికస్వీయ, విరహోత్కంఠిత, నాయకుడు, శఠుడు, ప్రోత్సాహదూతి, విరహవిప్రలంభశృంగారము, కరుణారసము, దైన్యము, అమర్షము, గ్లాని, చింత, విషాదము, ఆలస్యము, ఆర్తి, త్రాసము, ధృతి, ఔత్సుక్యము, హర్షము, రతులు, ఆవేగం.

పల్లవి. తావకీనకోపాతిశయేన తపతిసపదిసావిరహాభరేణ

దైన్యం, అమర్షం   గ్లాని, చింత, విషాదం, ఆర్తి, ఆలస్యం

శ్రీవెలుగోటికులాంబుధిచంద్రా శ్రితజనహితబంగారేచేంద్ర

ఔత్సుక్యం   హర్షం, దైన్యం

దానకేళి కీలాపరుషేణ త్వరితగమననిర్జితపవనేన

అగ్లా, ఆవేశం, గ్లాని, విషాదం

భావజచాపవిగళితేన సుమబాణనికరేణ

ఆర్తి, చింత   త్రాసము, చింత, విషాదం

బహుదీనతాం ॥తావకీన॥

దైన్యం

అనుప. తాంప్రథితగుణహితాం తవహితమేవాత్మనిసదా

దైన్యం, దైన్యం, ధృతి, దైన్యం, ధృతి

భిలషితాం తావకమతిసహితాం రమయసుచరితాం

దైన్యం, ధృతి, ఔత్సుక్యం

కురునితాంతమతికరుణాం తదుపరిధనేశతతవితరణ

దైన్యం

ధినుతజనపతికవిపూజిత గుణమణిని శాంతభరితశాంతే

సకలవిబుధజనహృదయ కువలయవిధో ॥తావకీన॥

దైన్యం

(యీచరణమంతా దైన్యముపట్టవలెను)

1. వారయసుదతిఖేదం పరిపూరయతస్యామోదం
చింత దైన్యం   దైన్యం హర్షం
దూపకురుసంవాదం నహి సారచయత్యపరాధం
దైన్యం,   దైన్యం
కారుణ్యేనవిలోకనిత్యం కామయతేప్యాదితవసాంగత్యం
దైన్యం,   ధృతి ఔత్సుక్యం
వారిజాస్త్రసమసుందరవిగ్రహ వసతిసన్నిహిత మోహావశాదపి
ఔత్సుక్యం,   మోహం,
గృహే శారికయానవదతి తస్యామిహశాంత
ఔత్సుక్యం, విషాదం చింత, దైన్యం
రసమంతరంగణేవహ ॥తావకీన॥
దైన్యం

2. దీనావనజనపోషణ కవిధీరశిరోమణివిభూషణ
హర్షం, దైన్యం   దైన్యం, హర్షం
మానితబహురసపోషణం స్తోతుంమనసీచ్ఛతి
దైన్యం   ధృతి, హర్షం
తవభాషణం మానయతామనురాగభరేణం
ఔత్సుక్యం, హర్షం
మందిరమానయసుఖమచిరేణ దానకర్ణతరుణీముపలాలయ
దైన్యం, ఆలస్యం, ఔత్సుక్యం,   దైన్యం, ఔత్సుక్యం
తవహింసదృశరూపామనుభావయ సానటిముకరో త్వము
ఔత్సుక్యం,   దైన్యం

వధారయ సారకరుణారసాశ్రియసా ॥తావకీన॥

దైన్యం, విషాదం, చింత

3. సంగీతకళాశారదసా సకలలక్షణవిశారదా అంగీకురు

ధృతి ధృతి

తాంత్వమ్ముదా మదనసంగరేషు తల్పేసదా శృంగారవతీ

దైన్యం, హర్షం, రతులు

మానయేతిసఖహే త్వంవదమాంప్రతిసంప్రతి బంగరేచన్నృపతే

ఔత్సుక్యం

శృణుమామకభాషణమతిహిత మవనీనాయక సంగమమభివాంఛ

ఔత్సుక్యం, దైన్యం.

య సుఖదాయక అంగనాపాంగసుమసాయక॥ తావకీన॥

దైన్యం

యీపదమునకు అర్థము.

తావకీన=నీసంబంధమైన కోపాతిశయేన కోప ఆగ్రహముయొక్క అతిశయేన ఎక్కువచేతనున్ను విరహభరేణ విరహభారముచేతనున్ను సా=ఆనాయిక ; సపది=మెల్లప్పుడున్ను ; తపతి=తపించుచున్నది. శ్రీ=శోభాయుక్తమయిన; వెలుగోటికుల వెలుగోటివారివంశమనే;అంబుధీ=సముద్రమునకు; చంద్ర=చంద్రునివంటివాడా;శ్రితజన=ఆశ్రితజనులకు; హిత=యిష్టమైనవాడా ; బంగారేచేంద్ర=బంగారేచేంద్రుడనే పేరుగలవాడా తావకీలి=దావాగ్నియొక్క కీలా=జ్వాలావలెను పరుషేణ=కఠినమైన త్వరితగమన తొందరనడకచేతను; నిర్జిత=జయింపబడ్డ, పవనేన=వాయువుచేత; భావజ=మన్మధునియొక్క; చాప=ధనస్సువల్లనుండి, విగళిత వదిపెట్టబడ్డ సుమబాణ పుష్పబాణములయొక్క నికరేణ సమూహముచేత బహుదీనతాం=విస్తారమైన దైన్యభావమును, ప్రాప్య=పొంది ॥తావన॥

అనుప. ప్రథితగుణహితాం ప్రథిత=ప్రసిద్ధమైన, గుణహితాం=గుణములయందు యిష్టముగలిగినటువంటిన్ని, తవ=నీయొక్క, హితమేన=అనుకూలమునే, ఆత్మని=మనస్సుయందు, సదా=యెల్లప్పుడున్ను, అభిలషితాం=కోరుచుండేటటువంటి, తావకీన=నీయొక్క, మతి=బుద్ధికి విహితాం=ఇష్టురాలైన, సుచరితాం, యోగ్యచారిత్రముగల తాం=ఆ నాయికను రమయ=క్రీడింపుము ;

నితాంత=ఎడతెగని; అతికరుణాం=మిక్కిలీదయను; కురు=చేయుము; తదుపరి=అటుతర్వాత; ధనేశ=కుబేరునివలెనే తత=విస్తారమగు వితరణధీ=దానబుద్ధిచే; నుత=స్తుతిచేయతగినవాడా, జనపతి=రాజులచేతను; కవి=కవీశ్వరులచేతను; పూజిత=పూజింపబడ్డవాడా; గుణమణి=గుణముల నేరత్నములకు, నిశాంత=నివాసమైనవాడా ; భరితశాంతా=నిండైన సాహసముగలవాడా ; సకల=సమస్తమయిన ; విబుధజన=పెద్దలయొక్క ; హృదయ=మనస్సులనే; కువలయ=కలువలకు; విధో=చంద్రునివంటివాడా ॥ తావకీన॥

1. సుదతి=నాయికయొక్క, ఖేదం=దుఃఖమును, వారయ=నివారింపుము, తస్యాం=దానియందు, మోదం=సంతోషమును;పరిపూరయ=నింపింపుము; సంవాదం=వివాదమును,దూరీకురు=దూరముగాచేయుము, సా=ఆ నాయిక, అపరాధం=అపచారమును, రచయతినహి=చేయదుగదా॥ కారుణ్యేన=దయచేత, నిత్యం=అనుదినమున్ను, విలోకయ=చూడుము, హృది=మనస్సుయందు, తవ=నీయొక్క ; సాంగత్యం=సంగరమును, కామయతే=కోరుచున్నది ; వారిజాస్త్ర=మన్మథునితో, సమ=తుల్యమయిన, సుందర=చక్కదనముగల, విగ్రహా=శరీరముగలవాడా, గృహే=గృహమందు వసత్యపి=నివశించుచున్నప్పటికి,నిహిత=వుంచబడ్డ, మోహవశాత్=మోహవశంవల్లనుండిన్ని, శారికయా=గోరువంకతోటి,నవదతి=మాటాడదు, తస్యా=దానిముందు, ఇహ=ఇప్పుడు, శాంతరసం=సహసరసమును, అంతరంగేణ, మనస్సుచేత, సహ=సహింపుము.

2. దీనావనజనపోషణ=దీనజనులను, రక్షించేటటువంటిన్ని, పోష
ణా=పోషించేటటువంటిన్ని, కవినికర=కవిశ్రేష్ఠులయొక్క, శ్రవణ=చెవుల
కు, విభూషణం=అలంకారమయినటువంటిన్ని, మానితబహురసపోషణ,
మానిత=కొనియాడతగిన, బహు=విస్తారమయిన, రసపోషణం=రసపోషణ
గలిగినటువంటిన్ని, తవభాషణం=నీయొక్క, మృదుమధురాలాపమును శ్రో
తుం=వినుటకు, మనసి=మనస్సునందు, ఇచ్ఛతి=కోరుచున్నది, మానయతా
మనురాగభరేణ, తాం=దాని, అనురాగభరేణ=అనురాగముతో గూడిన
మనస్సుతో మానయ=మన్నింపుము, మందిరమానయసుఖమచిరేణ, మం
దిరం=ఆనాయికా కేళీగృహమునుగూర్చి, అచిరేణ=వేగమే, సుఖం=సుఖ
ముగా, ఆనయ=రమ్ము, దానకర్ణ=వితరణమున కర్ణునివంటివాడా, తరు
ణీం=యౌవనమధ్యస్థమయిన, ఆనాయికను, ఉపలాలయ=లాలింపుము, తవ
హి=నీకుతగిన, సదృశరూపాం=సమానమయిన రూపంకల్గిన దానను, అను
భావయ=అనుభవింపుము, సానతిమకరోత్ సా ఆనాయిక, నతిం=నమ
స్కారమును, అకరోత్=చేసెను, త్వం=నీవు, అవధారయ=అవధరింపుము,
సారకరుణాశ్రయ, సార=శ్రేష్ఠమైనటువంటి, కరుణారస=దయారసమునకు,
ఆశ్రయ=ఆశ్రయభూతుడా, సా=అది ॥ తావకీన :—

3. సంగీతకళాశారదా, సంగీత=సంగీతమనెడు, కళా=విద్యకు, శార
దా=సరస్వతివంటిదియు, సా=ఆనాయిక, సకలలక్షణవిశారదా, సకల=స
మస్తమైన, లక్షణ=లక్షణములయందు, విశారదా=నేర్పుకలదిన్ని, తల్పేస
దా=పూలపాన్పున యల్లప్పుడున్న, మదనసంగరేషు=మన్మథక్రీడలయం
దు, అంగీకురు తాంత్వమ్ముదా, తాం=ఆనాయికను, త్వం=నీవు, ముదా=సం
తోషముచేత, అంగీకురు=అంగీకరింపుము, హేసఖి=ఓదూతి శృంగారవ
తీం=ఆనాయికను, ఆనయేతి=తీసుకురమ్మని, మాంప్రతి=నన్ను గూర్చి, సం
ప్రతి=యిప్పుడు త్వం=నీవు వద=చెప్పుము, బంగారేచనృపతి=బంగారేచ
మహారాజు, మామక=నా సంబంధమగు, అతిహితం=అతిప్రియమైన భా
షణం=పలుకులను, శృణు=వినుము, అవనినాయక=ఓమహారాజా, సంగమ
వాంఛయ సంభోగముకోరుము, సుఖదాయకా సౌఖ్యమునొసంగువా

డా, అంగనాపాంగసుమసాయక, అంగనా=స్త్రీలయొక్క, అపాంగ=క్రేగం టిచూపులకు, సుమసాయక=మన్మధునివంటివాడా ॥తావకీన॥

81. బేహాగ్ రాగం, రూపకతాళము.

నాయిక పరకీయ, ప్రౌఢ, అతృప్త, నాయకుడు అనుకూలుడు, సంభోగశృంగారము, కరుణారసము, అద్భుతరసము.

దైన్యము, విషాదము, శంక, శ్రమ, హర్షము, రతివిశేషములు, వితర్కము, నిర్వేదము, ఔత్సుక్యం, మోహము, ధృతి, స్మృతి, మతి.

పల్లవి. అంతలోనే నెల్లవారెనే అయ్యో యేమిసేతునే ॥నంతలో॥
దైన్యం, విషాదం, విషాదం, శంక, దైన్యం

అనుప. కాంతునిమనసెంతనొచ్చెనో యింతియెట్లుసైతునే ॥అంతలోనే॥
విషాదం, శంక, చింత, నిర్వేదం, దైన్యం, శంక, వితర్కం

1. పంతమునతటాసలేచి పైటచేరగుజారగా
విషాదం చింత, శంక
కాంతదొంతరవిడెమొసంగె కౌగలింపుచుండగా ॥అంతలోనే॥
విషాదం, శంక, దైన్యం, రతివిశేషములు, మోహం, విషాదం, శంక, వితర్కం

2. కోదుమగుబ్బలెదనుగదియ నదుముకొనుచుచాలా
విషాదం, హర్షం ఔత్సుక్యం, మోహం
పెదవితేనెలాననా మదినితోచువేళా ॥అంతలోనే॥
మోహం, విషాదం స్మృతి, మతి, నిర్వేదం

3. సోమభూపాలరమ్మని భామప్రేమమీరగా
ఔత్సుక్యం దైన్యం, మోహం, హర్షం
కాముకేళిలోనమిగుల కలసిమెలసియుండగా ॥అంతలోనే॥
ఔత్సుక్యం, విషాదం రతులు, ధృతి, హర్షం
శంక, విషాదం, నిర్వేదం

82. సురటరాగం, ఆదితాళము.

నాయికసామాన్య, ఖండిత, కనిష్ట, నాయకుడు, వైశికుడు, మానవతి, ప్రియమానవిప్రలంభశృంగారము, అద్భుతరసము, ఈర్ష్య, విషాదము, రోషము, అసూయ, అమర్షం, ఉగ్రత, దైన్యము, వితర్కము, ఔత్సుక్యము, హర్షము.

దానిబోధన వినవద్దుర నన్ను బాయన్యాయమా
అదినీకుప్రియమా నన్నేలరా బృహదీశ్వరా॥
వద్దజేరిముద్దుబెట్టవచ్చితే గద్దరించిమోమోరజేసేవుసామి
ఆదేరా భళిభళిరా ఔరౌర యిదిమేర పోపోరా॥
దానిబోధనవినవద్దుర ॥టీక॥
ఆనాయికయొక్క ఆలోచన ఆకర్ణించవద్దుర
దానిబోధన యిందుకు;—

1. పతాకంచెవితట్టున చూపి కనుబొమ్మలు పైకిఎగరవేయవలెను. హంసాస్యం చెవిరంధ్రమువద్దపట్టి సిరము కొంచెము వంచేది.

2. సూచీముఖం వెనుకకు చూపించి తర్వాత మృగశీర్షం చూపించి కపిత్థహస్తము చెవివద్ద త్రిప్పవలెను.

3. పతాకములతో ఒకవైపుకు కొట్టుతూ ముఖము పెడమర్గించి చిట్లించుచూ కపిత్థహస్తము నోటివద్ద విప్పవలెను.

4. కపిత్థహస్తముచే మెటికె విరిచినట్టుపట్టి హంసాస్యం యెదుట యీప్రక్కనుంచి ఆప్రక్కకు ఆడించవలయును.

5. మెటికెలు విరుస్తూ శివలింగహస్తముచే నూరుతూ అక్కడనే మాత్రలుజేసి అంగిట్లో వేసుకున్నట్లుగా చూపించవలెను.

6. మెటికెలు విరుస్తూ త్రిపతాకహస్తంబట్టి ఆకుకోసినట్టు కనువరచి ఆమూకు నలిపి రసంపిండి సిరస్సున అంటినట్టు పట్టవలెను.

దాని అనేచోట ఈర్ష్యచేత ఆస్త్రీయొక్క అవయవదూషణ చెయవలెను.

అది ఎట్లనగా;—

1. ఈడుతగనిది ॥యిందుకు.

(1) కర్తరీముఖముగాని అర్ధపతాకముగాని పట్టి పతాకములచేత నిషేధించేది.

(2) మృగశీర్షం ఎడమచేతనున్ను పతాకం కుడిచేతనున్ను ఎగుడు దిగుడుగాబట్టేది; పకపకనవ్వేది.

2. ముసలిది:—యిందుకు శరీరమందు అక్కడక్కడ ముకుళహస్తము బట్టి విప్పచుండవలెను.

3. ముఖమువాడినది:—యిందుకు ; పతాకముచేత ముఖము చూపి దైన్యమున్ను నిద్రయున్ను పట్టవలెను.

4. కన్నులు లోతుకుపోయినది:—యిందుకు , కన్నులు సూచీముఖముచేత చూపించి ఆసూచీముఖము చేతనే లోతుకుపోయినట్లు చూపేది.

5. బోసిది:—యిందుకు ; శిఖరహస్తముచేత దంతములు చూపి పతాకముచేత లేదని చూపి నవ్వేది.

6. బొక్కిది అనగా చప్పిదవడలుగలది:—యిందుకు లాంగూలహస్తములో రెండుదవడలు యిమడవలెను.

7. కుచములు ఎండినది:—యిందుకు; పద్మకోశములచేత కుచములవద్ద పట్టి సందంశములచేత ఎండినవని చూపవలెను.

(ముఖమందు చిట్లింపు కనపడవలెను)

8. పీనమధ్య అనగా బలిసిన నడుము గలది :యిందుకు నడుమును అర్ధచంద్రముతో పట్టి చూపించేది.

ముష్టిహస్తముపట్టేది ముఖమున చిరునవ్వు కన్నువికాస యీరెండున్ను మిళితము కావలెను;—

యిట్లాటి అవయవదూషణ చేయవలెను యిట్టి అవయవ వికారములు వున్నప్పటికి దానియందు నాయకునకు కలిగియుండెడు అనురాగ అతిశయము యీ నాయిక చూచి సహించలేదుగనుక అసూయ అనే సంచారి పట్టినది.

ఆనాయకి యెట్టిదనగా ;

1. సాంసాలమారి ||యిందుకు—

కటకాముఖంగాని సందంశంగాని పతాకంలో నుండవలెను. కపిత్థహస్తముచేత యిస్వాడమును చూపేది; యిందులో ముఖమందు దైన్యము వుండవలెను.

2. పదుగురిని కూడేది; ఇందుకు—

పది శిఖరహస్తములు పట్టి అర్ధపతాకం పట్టి ఆశ్చర్యమును పొందవలెను.

3. వట్టి బాసలమారి; యిందుకు—

ముకుళములు విసుకుదలగా జార్చి సర్పశీర్షముపైన పతాకముచేతగాని శిఖరముమీద పతాకముబెట్టిగాని నెత్తిమీద చెయ్యిబెట్టిగాని హంసాస్యం పట్టవలెను;

ఇక్కడ నాయకుని జూచి హేళనగా నవ్వేది.

4. దొంగవలపులది యిందుకు—

కటకాముఖముమీద ముకుళముపట్టి ఉత్సంగహస్తముబట్టి నాయకుని పతాకములచే పొడవవలెను ముఖమందు దీనభావముమాత్రం విడువకూడదు.

N. B. ఉత్సంగహస్తమనగా:—

మృగశీర్షహస్తం వామహస్తమందు భుజముకు పైగాబట్టి ఆడించి కుచములను నిక్కబొడవవలెను.

5. క్రీకనుచూంగ ఇందుకు.

కర్తరీముఖం అర్ధపతాకం పట్టి నిషిద్ధహస్తంపట్టి మృగశీర్షం పట్టవలెను

N. B. { కటకాముఖముమీద ముకుళంపట్టిన యడల నిషిద్ధహస్తమగును. }

6. మాంత్రికురాలు; ఇందుకు—

మృగశీర్షం ముందుచూపించి పతాకం నోటివద్దబెట్టి వుంచవలెను.

ఇట్లాటివి పట్టవలెను.

బోధనా అనగా మాట ఇందుకు,

కపిత్థహస్తము నోటివద్ద విప్పవలెను.

మాయ ఇందుకు కర్తరీస్వస్తికం పట్టవలెను.

కర్తరీస్వస్తిక మనగా కర్తరీహస్తములు స్వస్తికముజేయగా కర్తరీ స్వస్తికమగును.

వినవద్దురా

వినవద్దురా 1 సామం } యిందుకు హంసాస్యం చెవి రంధ్రమందు పట్టి పతాకముచేత నిషేధించి బ్రతిమాలవలెను.

యీనిషేధించునంతవరకూ పట్టుతూ

1. ముద్దుపెట్టవలెను.

2. ఆలింగనము చేసుకొనవలెను.

3. శరీరమును దువ్వినట్లు పతాకముచేత పైనుంచి క్రిందికి రెండుమూడుసార్లు లాగవలెను.

2. (దానం) ఇందుకు

1. తనకుచములను దానమివ్వవలెను; ఇందుకు పద్మకోశములు కుచములవద్ద రెండుసార్లు త్రిప్పి ముకుళములచేత. దానమిచ్చెదనని చూపించవలెను.

2. హారములు యిచ్చెదనని చూపేది; యిందుకు సందంశములచేత హారములుచూపి మయూరహస్తముచేత వేసినట్లు అభినయించేది.

3. పూలదండలు వేసెదను అని యిందుకు పద్మకోశహస్తములు చక్రాకృతిగా చూపించి మయూరహస్తములచేత వేసెదనని చూపేది.

4. అధరామృతము పుచ్చుకోఅని యిందుకు శిఖరహస్తము అధరముకు చూపి అరాళహస్తముపట్టి రావోయిఅని పిలచినట్టు శిరము ఆడించేది.

5. అధరము పానంచేస్తావుఅని అడిగేది; యిందుకు శిఖరహస్తము మీద శిఖరహస్తము పొడిచి అధరమువద్ద పట్టి బాగావుంటుందా అని అడిగినట్టు శిరము ఆడించవలెను.

యీ రెండువుపాయములు చూచిచూచి వినివిని మొద్దువలె పూరుకున్నాడని వక్కసారి చూపించేది; యిక్కడ స్తంభమనే సాత్విక భావము పట్టవలెను.

3. (భేదం) యిందులో.

1. కన్నులెర్రజేయవలెను.

2. ముఖమందు బొమముడి వేయవలెను.

3. యిది తగదని పతాకములచేత బుగ్గలు పొడవవలెను.

4. యిది నీతికాదుఅని కోపించవలెను. యిందుకుపతాకములు వెనుకకులాగుకొని హంసాస్యంపై నుంచి క్రిందికి లాగి హంసపక్షకంచేత కూడదు అని కోపించేది.

N.B. కోపము కన్నులవల్లను కనుబొమ్మలవల్లను కలుగును.

5. పతాకం పతాకంలో తిరగవేసి నిష్ఠూర్యంగా కొట్టేది. దండనోపాయము మీప్రౌఢకు పనికిరాదు కాబట్టి అదివల్లపడదు.

నన్నుబాయ ॥టీక॥ నన్నువదిలిపెట్టుట.

యిందుకు

పతాకంగాని హంసాస్యంగాని మృగశీర్షంగాని రొమ్మున ఆని కర్తరీముఖంగాని అర్ధచంద్రంగాని కపోతంగాని సూచీముఖంగాని పతాకములుగాని కూర్చి విడదీయవలెను; వేటికవే వేరువేరుగా విడదీయవచ్చును; అట్లావిడదీయడంవల్ల పదిహస్తములుగాతేలును.

1. నన్నుమరచుట ॥యిందుకు॥

పతాకం రొమ్మున ఆని ముకుళిములు జూపుచూ కన్నులు మూయవలెను.

2. నన్నుదోచుట ॥యిందుకు.

మృగశీర్షం రొమ్మున ఆని దైన్యముతో ముకుళము రొమ్మున ఆని బ్రతిమాలినట్లు అగుపడవలెను.

న్యాయమా ॥టీక॥ ధర్మమా॥ యిందుకు.

1. హంసాస్యం పైనుంచి క్రిందికి లాగి మణిహస్తం వెతకలగా జూచుస్తూ శిరస్సుపైనుంచి ప్రశ్నగాపాచవలెను.

2. సూచీముఖం ముందుకు నొకసారి ఒరగబట్టి హేళనచేసినట్లు పతాకము ఆడించవలెను.

3. పతాకములు పైకెత్తి నిష్ఠూర్యముగా పతాకములు ఆడిస్తూ చూడవలెను.

4. ముక్కున సూచీముఖం పట్టేది; రోషముతో నవ్వబోయేది.

అది ॥టీక॥ ఆనాయికి.

యీమాటలకు పైనచెప్పిన స్త్రీవిషయములో తెలిసినన్ని అభినయిస్తూకర్కటకహస్తం పట్టుచుండవలెను

ఏలాగనగా.

1. యౌవనముతగ్గినది (2) ముసలిది (3) ముఖమువాడినది (4) కన్నులులోతుకుపోయినవి (5) బోసిది (6) బొక్కిది (7) కుచములుఎండినది (8) పీనమధ్య అనగా బలిసిన నడుముగలది యిట్లాటి అవయవదూషణ చేయవలెను.

నీకు ॥యిందుకు॥ సూచీముఖంగాని పతాకముగానిపొడిచినట్లు పట్టేది.

ప్రియమా ॥టీక॥ అనుకూలమా॥ యిందుకు

1. అలపల్లవం పట్టి శిఖరంచేత అడిగేది.

2. చతురములు పట్టి ఆడిస్తూ శిఖరంచేత ప్రశ్నగా అడిగేది.

3. పతాకములు పైకి రెండుమూడుసార్లు యెగరపట్టి శిఖరహస్తముచేత ప్రశ్నగా అడిగేది.

4. ఉత్సంగ హస్తము పట్టి పతాకములచేత తొందరగాను ఉర్ధ్వగాను పొడవవలెను.

N. B. ఉత్సంగహస్తమనగా ఎడమకుడిబాహువులయందు కుడి ఎడమ సర్పసిరములుంచితె ఉత్సంగ హస్తమవును ఇది కౌగలింపుకు వొప్పును.

నన్నేలరా ॥టీక నన్ను పరిపాలించుమురా॥

ఇందుకు

1. పతాకమును రొమ్మున ఆని శిఖరహస్తం పట్టేది.
(ఇక్కడ దీనభావంగా కనపడవలెను)

అంతట

2. మృగశీర్షములు రొమ్మున ఆని శిఖరహస్తము పట్టవలెను.

3. హంసాస్యం రొమ్మునపట్టి శిఖరహస్తం పట్టేది.
(శిఖరహస్తము భర్తృభావమును తెలియచేయును)

4. పతాకము రొమ్మున ఆని సూచీముఖం త్రిప్పేది.

5. హసాస్యం రొమ్మున అని సూచీముఖం తిప్పి చతురములచేత బత్తిమాలినట్లు పట్టవలెను.

6. హంసాస్యం రొమ్మున అని పతాకములు పైకియెగదీసి అపతాకములచేత నాయకుని పొడవవలెను.

ఇక్కడ ఇచ్చిపుచ్చుకోవలెను.

ఇచ్చిపుచ్చుకోవడమనగా:—

1. విడెము పుచ్చుకొని ముద్దుబెట్టుమనుట.

ఇందుకు.

కటకాముఖముతోగాని సందంశంతోగాని విడెము లిచ్చినట్లు చూపుచు సూచీముఖంపట్టి సందంశెంతో ముద్దుబెట్టుకొని మృగశీర్షంతో బిలిచి నవ్వవలెను.

2. నాఅధరము పుచ్చుకొని ఆలింగనము ఒకటి ఇమ్మా.

ఇందుకు

శిఖరంమీద శిఖరంనొక్కి హంసాస్యం పట్టి సూచీముఖంపట్టి పుత్సంగం పట్టేద సర్పశీర్షంచేత బుజ్జగించేది.

3. కుచములను పుచ్చుకో వకకేళిని దెబ్బ.

ఇందుకు

పద్మకోశములు గుబ్బలవద్ద పట్టి ముకుళములచేత ఇచ్చి కన్నుసైగతో పుచ్చుకోమని కపిత్థహస్తము పట్టి కర్తరీముఖం పట్టి చతురములచేత బతిమాలవలెను

4. మదనకేళికి ॥రారా॥ ఇందుకు.

శిఖరహస్తంపట్టి కర్తరీస్వస్తికం పట్టి అతివేగము ముఖమున కనపడేటట్టు మృగశీర్షకములచే బిలువవలెను.

బృహద్దేశ్వరా ॥టీక॥ ఇది శివాకారము.

ఇందుకు పట్టవలసినవి:—

1. శిఖరహస్తం పతాకమందు పట్టవలెను.

2. బాణహస్తము పట్టేది.

3. బాణహస్తముపైని శిఖరహస్తము వుంచేది.

4. పతాకమందు శిఖరహస్తము వుంచేది.

(ఇదే శివలింగహస్తము అనబడును)

5. ఎడమవైపున మృగశీర్షం పట్టి కుడివైపున శిఖర హస్తము పట్టేది.

(ఇది అర్ధనారీశ్వరలక్షణం)

6. సర్పశీర్షములు పట్టి మయూరహస్తముచేత ముగించేది.

7. సింహముఖంగాని పూర్ణనాభంగాని పులికి పట్టి హంసాస్యంచేతగాని కపిత్థహస్తముచేతగాని కటకాముఖంచేతగాని కర్తరీముఖంచేతగాని వొలిచిశిఖరహస్తములచేతగాని మృగశీర్షములచేతగాని శరీరమును కప్పుకోనవలెను.

(పులిచర్మధారి)

8. కతేరీముఖంగాని త్రిపతాకంగాని జపలకృతిగా కనపర్చి హంసాస్యం పైనుంచి క్రిందికి లాగేది.

9. సింహముఖం పట్టి దానిపైన శిఖరహస్తం పట్టవలెను.

(వృషభవాహనుడు)

10. హంసాస్యం పైనుంచి క్రిందికి లాగి పతాకముచేత భస్మధారుడు అనిపట్టేది.

{శివునికి పట్టవలసినవి
మరిపకహస్తరు}

1. శివలింగహస్తము పట్టవలెను అదిఎలాగనగా వామమందు అర్ధచంద్రముబట్టి దానిపైని శిఖరము పట్టేది.

2. రేఖాచంద్రహస్తము సిరస్సుయందు పట్టవలెను.

(ఇది బుమత నెలదాల్పుకు వొప్పును)

3. త్రిపతాకం కదలిస్తూ పట్టి ముఖమందు చతురహస్తం చూపవలెను.

(ఇదిశగకన్నుగలవానికి వొప్పును)

4. ఆకాశగంగను ధరించినట్లుగా సిరస్సుయందు పద్మకోశం కనపర్చవలెను ఇది మిన్నవాకదాల్పుకు వొప్పును.

5. గరళమును కంఠమందు ధరించుటకు అరాళహస్తము పట్టి కంఠమువద్ద సందంశం క్రిందినుండి మీదికి కనపర్చవలెను.

(ఇది కరకంఠునికి వొప్పును)

6. త్రిశూలము ధరించుటకు త్రిపతాకం కనపర్చవలెను.

(ఇది ముమ్మొనవాలుదాల్పుకు వొప్పును)

7. వామమందు మృగశీర్షమున్ను దక్షిణమందు త్రిపతాకమున్ను పట్టవలెను.

8. వామహస్తము పద్మకోశం బట్టి కుడిచేత త్రిశూలమును ధరించినట్టుగా త్రిపతాకం బట్టితే.

(ఇదిఅర్ధనారీశ్వరునికి వొప్పును)

1. వద్దజేరి ॥టీక॥ దగ్గరప్రవేశించి॥

ఇందుకు.

చతురములు పట్టవలెను...మణిహస్తముబట్టి మూగించేది ముఖమున సందేహం కనపడవలెను.

ముద్దుబెట్టవచ్చితే॥
ఇక్కడ నాయిక చేసేపని—

1. సందంశహస్తము నోటివద్ద బెట్టి ముద్దిడి ముఖమున దైన్యంతో పతాకములు వెతకల వేయవలెను.

2. మాట్లాడబోతే॥ యిందుకు కపిత్థహస్తము, నోటివద్దవిప్పి హంసాస్యం పైనుంచి లాగేది

3. నాయకుని దగ్గిరబిలువబోతే॥ యిందుకు.

శిఖరహస్తముబట్టి సూచీముఖముచేత ఆశిఖరహస్తమును కనపర్చి దానిపక్కనే మృగశీర్షంచేర్చి పతాకంచేత ముగించేది.

మణిహస్తము వెతకలగా జార్చేది.

మణిహస్తమనగా పతాకహస్తమందు అంగుళాలు ఇంచుక వంచితే మణిహస్తమగును.

4. నిన్ను ముట్టుకోబోతే.

యిందుకు.

పతాకముబట్టి వంచవలెను.

ఇక్కడ సందేహించినట్టు పట్టవలెను.

గద్దరించి మోమోరజేసేవునని॥
యిక్కడనాయకుడు జేసేపని—

1. కన్నులెర్రజేయువలెను.

హంసపక్షకములు పట్టవలెను.

అంజలి హస్తముచేత మొక్కేది.

యిక్కడ మరివకతీరుగా పట్టవలెను॥ ఏలాగనగా

ఆ అని కాలిమానము జల్దుగా ముందుకు సాగించి ముఖమందు భీకరము చూపిస్తూ ఊర్ణనాభహస్తములు రెండు కొద్దిగా వెనుకకు లాగవలయును.

ఊర్ణనాభహస్తమనగా పద్మకోశహస్తమున అయిదువేళ్ల కొనలు వుంచితే ఊర్ణనాభ హస్తమగును.

2. నినుకొని చెక్కిళ్ళు మూసుకొనేవు.

ఇందుకు.

బొమముడివేసి పతాకములు రెండు చెక్కిళ్ళమీద వుంచవలెను.

3. శివాదృష్టితో లేచిపోయెదవు.

ముద్దుబెట్టవచ్చితే॥
ఇక్కడనాయిక జేసేపని.

5. నిన్నుపట్టబోతే
ఇందుకు.

సూచీముఖముబట్టి అర్థచంద్రం ముకుళములోకి మార్చవలెను.

ఇక్కడతొందరవుండవలెను.

6. నీ అధరము అనబోతే॥
ఇందుకు.

పతాకము పొడిచి శిఖరము మీద శిఖరము పొడిచి సందంశం అధరోష్టముక్రింద పట్టి ధుతసిరస్సు చేత ఆడించవలెను. ధుతసిరస్సు అనగా ఎడమకుడిపక్కలయందు గదలించునట్టిసిరస్సు ధుతసిరస్సుఅనబడును.

7. నిన్ను కౌగలించుకోబోతే
ఇందుకు

పతాకముచేత పొడిచి ఉత్సంగహస్తంచేత ఆలింగనము చేయవలెను. ఇక్కడదీనభావం కనపడవలెను. చేతులునీరసముగా జార్చేది.

8. మరుకేళి గూడుమంటే.
ఇందుకు

కర్తరీస్వస్తికంబట్టి అర్ధపతాకం బట్టి కపిత్థహస్తము నోటివద్ద పెట్టేది

గద్దరించిమోమోరజేసేపుసామి॥
ఇక్కడ నాయకుడు చేసేపని.

ఇందుకు.

కన్నులు సాచీదృష్టిపట్టి సూచిహస్తం ఆడించేది.

సాచీదృష్టి అనగా కడకంటితో జూచేది.

ఇందుకు.

4. అధరమును కొరుకుతూ అవతలకు తుంగేవు.

ఇందుకు.

అధరముమీద పైదంతవరుస నొక్కి కుంగేది లేక వొరిగేది.

5. తీవ్రముగ చెయ్యి వెనుకకు లాగుకొనేవు.

ఇందుకు.

చెయ్యి వెనుకకు లాగుకొనవలెను. ఇక్కడ తొందర వుండవలెను.

6. అయిష్టముగా అధరమును తుడిచి వేసుకొనేవు.

ఇందుకు—

కర్తరీముఖము పట్టి నోటిని పళ్ళు బిగించి అధరమును తుడిచివేసుకోవలెను.

7. ఆగ్రహముతో తోసివేసేవు
ఇందుకు

ముద్దుబెట్టవచ్చితే॥ ఇక్కడ నాయిక చేసేపని.	గద్దించి మోమోర జేసేవుసామి॥ ఇక్కడ నాయకుడు జేసేపని.
	ఆలపల్లవములు యెగుడు దిగుడుగా పట్టి ఆడించి కోపదృష్టితో చూస్తూ పతాకములచేత తోసివేయవలెను. 8 దొంగ నిట్టూర్పులిడుట. ఇందుకు కర్తరీముఖము బట్టి రొమ్ములు ఎగర చేయుచు వుశ్వాసనిశ్వాసలు వడిగా పట్టవలెను. ఇక్కడ శ్రమలక్షణం కనపడవలెను.

నాయిక చేసే యెనిమిదింటికి జవాబులుగా నాయకుడు యీపనులు చేసినాడు.

అదేరా ॥టీక॥ అదేనురా॥

ఇక్కడ,

1. ముఖమును కన్నులను వికాస కనపడవలెను.
2. ఇక్కడ చిరునవ్వుతో పద్మకోశహస్తముచేత నోరు మూసుకుని నవ్వేది.
3: ఇక్కడ అర్ధచంద్రం చెక్కిళ్ళమీద పట్టి నవ్వేది.
4. గడ్డమున సూచీముఖం పట్టేది.
5. ముక్కున వేలు వేసుకుని ఆశ్చర్యపొయ్యేది.

భళిభళిరా ॥టీక॥ శెబాష్ శెబాషురా.

ఇందుకు

1. సూచీముఖములచేత ఆడించేది.

2. బుగ్గమీద సూచీముఖము పట్టేది.

(వికాసము మానవద్దు)

3. అలపల్లవములు ముందునుంచి వక్రాకృతిగా ముఖమందు చిరునవ్వుతో తల ఆడించి పట్టవలెను.

4. కాలియొక్క గతితోటి సమముగా సూచీముఖము మునుపటు ఆడించుచూ శిరఃకంపముకూడా చేయవలెను.

5. కనుబొమలు ఎగరవేయవలెను.

అవురవురా ॥టీక॥ అవును అవునురా॥

ఇందుకు

నిష్ఠురముగా అలపల్లవములు ఆడించేది.

వికాస మానవద్దు.

ఇదిమేరా ॥టీక॥ యీపని మర్యాదా॥

యిందుకు

1. మణిహస్తము వెలికలగా జార్చుతూ హంసపక్షకం ముఖమునకు అడ్డంపట్టి శిఖరహస్తముచేత ప్రశ్న చేయవలెను. ముఖమున ప్రశ్న లక్షణం కనపడవలెను.

2. పతాకములు జార్చి మృగశీర్షములు ముఖమున చాటుపెట్టి శిఖరహస్తముచేత అడిగేది.

3. ఎడమచేతిని పతాకం వెలికలగా జార్చి కుడిచేతిని హంసాస్యం పైనుంచి క్రిందికి లాగవలెను. (నిష్ఠురముగా పతాకములు జార్చేది.)

4. పతాకము ఎడమచేతిని జార్చి మణిహస్తములు పట్టి ఆడించి శిఖరహస్తముచేత ప్రశ్న చేసేది.

పోపోరా ॥టీక॥ వెళ్ళువెళ్ళురా॥

యిందుకు

1. కటకాముఖముచేత చిటికె వేస్తూ పతాకముచేత నిషేధించేది.
2. పతాకములచేత నిషేధిస్తూ వెనకముఖము పెట్టవలెను.
3. విసుకుగా అభాషణముగా వుండవలెను.

   అభాషణమనగా మాటలాడక వుండవలెను.
4. కన్నులను అశ్రువులు విడువవలెను.
5. ఈర్ష్యతో నిట్టూర్పులిడుతూ నాయకుని చూచేది.
6. పతాకములో పతాకము వేసి కొట్టేది.
7. కర్కటహస్తముచేత ఎగతాళి చేసేది.

   (కర్కటహస్తమనగా ఊర్ణనాభహస్తముయొక్క వేళ్ళసందులయందు రెండవచేతివేళ్ళను చొప్పించి పట్టినయెడల కర్కటహస్తమగును. దీనికి విష్ణువు అధిదేవత.)
8. సూచీముఖములచేత యెద్దును తోలినట్టుతోలేది.
9. చాలుచాలును నీధోరణి తెలిసినది అని చెక్కిళ్ళమీదపతాకము దువ్వి ధుతసిరస్సుతో నోటను నిష్ఠురధ్వనిచేయవలెను.

   {ధుతసిరస్సు అనగా యెడమ కుడిదిక్కులయందు వెల్లనే కదలించుటవల్ల ధుతసిరస్సు అగును. ఇచ్ అని అనుటవల్ల నిష్ఠురధ్వని కలుగును.}
10. పతాకములు చప్పట్లుగా కొట్టవలెను.

☞ యీపదములో వచ్చు నాయిక రస శృంగారములయొక్క వివరములు.

సామాన్య అనగా ద్రివ్యదానమాత్రము నిమిత్తముగా సకలపురుషులయందు ననురాగముగలది.

ఖండిత ॥అనగా॥ ప్రియునియందు అన్యస్త్రీ సంగమచిహ్నాలను జూచి ఈర్ష్యను బొందునది మరిన్ని నన్యోపభోగచిహ్నితుండై ప్రాతఃకాలమందు వచ్చిన నాయకుని జూచి కోపించునది మరిన్ని అన్యకాంతాసక్తుడైన భర్తను దండించేది.

దీనికి చేష్టలు ఆరు.

1. దృఢములేని మాటలాడుట.
2. విచారము.
3. కాకనొందుట-కాక అనగా కోపము.
4. నిట్టూర్పులుచ్చుట.
5. తెలతెలబోయి యూరకుండుట.
6. కన్నీరు నించుట.

యీనాయికకుపనులు.

కనిష్ట ॥అనగా॥ స్వల్పపతి స్నేహము గలది.

నైశికుడు ॥అనగా॥ సకలవేశ్యోప భోగరసికుండు.

మానవతి ॥అనగా॥ నాయకుడు జేసిన నేరమును సూచించునాగ్రహముగలది.

అద్భుతరసము ॥అనగా॥ యెన్నడున్న చూడనిది దృష్టమైనప్పుడు పుట్టేను.

దీనికి అనుభావములు

1. ప్రసన్నమైన ముఖరాగము.
2. నేత్రవిస్తారము.
3. రెప్పపాటులేకయుండుట.
4. తల కదలించుట.
5. కపోలప్రదేశముకదలించుట. కపోలమనగాగండస్థలముచెక్కిలి.

మానవిప్రలంభశృంగారమనగా చూచుట ఆలింగనము మొదలైనవానిని నిరాకరించుటవల్ల కలుగునది.

యీమానవిప్రలంభము రెండువిధములు.

1. ప్రణయమానమనిన్ని
2. ఈర్ష్యామానమనిన్ని } రెండువిధములు

ఈర్ష్యామానవిప్రలంభశృంగారమనగా—

అన్యస్త్రీ సంభోగము నెరుగుటచే ప్రియునియందు గలుగు కోపము ఈర్ష్యామానమనబడును.

యిందుకు

1. ఆభాషణము (2) ఉపాలంభము (3) బెదరించుట (4) కొట్టుట (5) వైముఖ్యము (6) కన్నీరు (7) ఓర్వమి యివి మొదలైనవానిచే నెరుగదగినది.

దీనినెరుగుట; వినుట చూచుట అనుమానము యీమూటిలో దేనివల్లనైనా నగును.

1. ఆభాషణము అనగా మాటలాడకపోవుట.
2. ఉపాలంభము అనగా దూషణతోగూడిన హాస్యము.
5. వైముఖ్యము ॥అనగా॥ ముఖము పెడగా ద్రిప్పుట.
7. ఓర్వమి ॥అనగా॥ ఓర్వలేనితనము.

ఈర్ష్యయనగా నాయకునియొక్క అన్యాసక్తిచే కలిగిన మనోవికారము.

మానము! అనగా॥ కోపము.

☞ వేడుకొనుటకు లేక ప్రార్థించుటకు మొదలగు భావములకు పట్టవలసిన హస్తముల వివరము.

1. ప్రార్థించుటకు పుష్పపుట హస్తము పట్టవలెను.

2. డిటో—అర్ధచంద్రములు రెండున్ను చాచి తల ఆడించవలెను.

3. డిటో—అంజలిహస్తము బట్టి తల ఆడించవలెను.

4. బ్రతిమాలుటకు ముకుళహస్తము బట్టి తల ఆడిస్తూ బ్రతిమాలవలెను.

5. డిటో—లాంగూలహస్తము బట్టి తల ఆడిస్తూ బ్రతిమాలవలయును.

మంగళము.

సురటరాగం, మిశ్రగతి-చాపుతాళము.

ప. పా, పాపా॥ పపా-పమపా॥ ససా-సీధా॥ పపా-రీమా॥
మా, కుల॥ మున-ఇకిహా॥ వర-మొస॥ గిన-సీకు॥
పా,-ధానిధపా॥ ,,,-మాపధ॥ పా,-మగగరి॥ ,,, సా,,॥
మం,-గళఅళం॥ ,,,-శుభఅ॥ మం,-గఅళం॥ ,,;-ం,,

అ. రీ,-మామ్రా॥ పా,-నీసా॥ రిమా-రీసా॥ నిధా-నిసరీ॥
మా,-కుల॥ బ్రో,-చిన॥ మద-నజ॥ నక-సీతకు॥
సా,-నిధపా॥ ,,,-మాపధ॥ పా,-మగగరి॥ ,,,-సా,,॥
మం,-గఅళం॥ ,,,-శుభఅ॥ మం,-గఅళం॥ ,,-ం,,॥

చ. 1. మదగజ-గమనమా-నితసద్గు-ణాసీకు॥ మంగళం శుభ-మంగళం॥
మదమోహా-రహితమం జులరూప-ధరనీకు॥ మంగళం-శుభ-మం.

2. మనసిజ-వైరిమా-ననసద-నాసీకు॥ మంగళం-శుభ-మంగళం.
మనవిని-విని మ-మ్మేలుకో-న్న సీకు॥ మంగళం శుభ-మంగళం.

3. మామన-మున నెల-కొన్న కృ-ష్ణనీకు॥ మంగళం శుభ-మంగళం.
మామనో-హరప-లిత త్యాగ రాజ॥ మంగళం-శుభ-మంగళం.

మంగళం.

సౌరాష్ట్రరాగం, ఆదితాళము.

పాధనీన- దానిదపా-పమధపపమ-గమగరిరీ-సాసనిధా-సారీ
నీనాఆఅ-మఅఅఅ-రుఉఉఉపఅ-ముఉలఅకు-నిత్యఅఅ-జ
రీ-మాధపామ-గమగరి-గమపమ ॥౧॥ పాధనిసాదా-దానిధపా-సా
య-మంగఅఅళంంం-ంంంం ॥౧॥ నీనఅఅఅ-మఅఅఅ-ని
సనిధా-నిసరిసాసరిగరి-గమపధపమ గమపమ పధనిపమ ॥౨॥
త్యఅఅ-జఅఅఅ-య అఅఅ-మంంంంం-గఅఅఅ-ళంంంంం ॥౨॥
సాధనిధనిసాని-దానిధపా-గమపమరీ ॥౩॥ పాధనిసారిసధా ॥౪॥
నీనఅఅఅఅఅ-మఅఅఅ-మఉనఅకు ॥౩॥ నీనఅఆఅఅఆ ॥౪॥
గధసాసా-రిరిరి సారిగరి-ససా ॥౧॥ సిధపమ-ధాసాసా ॥౨॥ సా
పదమాన-సుతుడు-పఅఅట్టు-ఉఉ ॥౧॥ వఅవఅ-మాఆన ॥౨॥ పా
సాసా-సనిసారి సనీ-నీన-దాదానిదపమ ॥౧॥ నీసా-నీసా-నీసా॥
డాఅ-రఅఅఅఅఅ-వింద-ములకుఉఉఉ ॥౧॥ పాఅ-దాఅ-ఆఆ॥
౨॥ నీసరీం-నిసరీస ॥౩॥ సిసరిగరిస-నిసరిగరిస ॥౪॥ దాదాపరి
౨॥ పఅఆఅ-పఅఆఅ ॥౩॥ పఅఅఅఅఅ-దఅఅఅఅఅ ॥౪॥ పవమఅ
గమగమగరిరీన ॥౫॥ పదనిధపమ-వధసినరిన-నిదనిధపా॥ నపము
అఅఅఆఅఅనఅ ॥౫॥ నిఇఇఇఇఇ-నఅఅఅఅఅ-ముఅఅఅఅ ॥క్రా-హా
రములు-నటియించు-నురమునకు ॥నీ॥ నళినారీ-తీరుగేను-నవ్యమోము
నకు ॥నీ॥ పంకజాక్షి-నెలకొన్న-అంక-యుగమునకు ॥నీ॥ ప్రహ్లాద-నారదా
ది-భక్తులు పొగడుచుండే ॥నీ॥ రాజీవనయన త్యాగ-రాజవినుతమైన ॥నీ॥

రెండవభాగమునందు క్షేత్రియపదములకు
అభినయము లక్ష్యముచేసిన
౭ వ అధ్యాయము
సమాప్తము

శ్రీరస్తు.

హస్తాది దృష్టి భేదములు.

---

1 అధ్యాయము ప్రారంభము

హస్తన్యాసాదులచే పదములయర్థములను వ్యక్తముగా తెలియ జేయునది అభినయమనబడును.

అది

1. అంగికము (2) వాచికము (3) ఆహార్యము (4) సాత్వికము అని నాలుగువిధములు.

1. అంగములచేజూపబడునది అంగికమనబడును.

2. మాటలచేరచింపబడునది వాచికమనియనదగును.

3. హారకేయూరాదులచే నలంకరించుకొనుట ఆహార్యమనదగును.

4. సాత్వికాదిభావములచే అభినయించుట సాత్వికమనందగును.

నృత్యము; శిరోభేద, దృష్టిభేద, గ్రీవాభేద, హస్తభేదంబులం బరగుచుండును.

9 అందు శిరోభేదములు.

1. సమము; (2) ఉద్వాహితము; (3)అధోముఖము; (4)అలోలిత ము; (5) ధుతము; (6) కంపితము; (7) పరావృత్తము; (8) ఉత్క్షిప్తము (9) పరివాహితముఅని 9 విధములు.

1. సమముఅనగా; తలనువంచక, పైకెత్తక, కదలింపక, సమముగానిలుపుట సమమనబడును.

(దీనిని, నృత్తారంభము మొదలగువానియందుపయోగించునది)

2. ఉద్వాహితము; శిరస్సును, ఊర్ధ్వభాగమునకెత్తి, ఆపిదప, సమముగానుంచుట (దీనిని, ధ్వజము మొదలగువానియందుపయోగించునది).

3. అధోముఖము: క్రిందిపక్కగాశిరస్సునువంచుట; దీనిని, సిగ్గు మొదలగు వానియందుపయోగించునది.

4. ఆలోళితము; శిరస్సును, చక్రాకారముగాత్రిప్పుట.

(దీనిని, గాఢనిద్ర మొదలగువానియం దుపయోగించునది)

5. ధుతము; ఎడమకుడిపక్కలయందు శిరస్సునుకదలించుట;

(దీనిని, లేదనుట మొదలగువానియం దుపయోగించునది)

6. కంపితః—మీందు, క్రిందుగాశిరస్సును గదలించుట.

(దీనిని, కోపము మొదలగువానియం దుపయోగించునది)

7. పరావృత్తము,—ప్రక్కగా శిరమును త్రిప్పుట;

(దీనిని, అట్లుచేయుమనుట మొదలగువానియం దుపయోగించునది)

8. ఉత్క్షిప్తము=పొడవుగానెత్తబడిన, శిరస్సు రెండుప్రక్కలగదలించుటదీనిని, చేకొనుము మొదలగు వానియం దుపయోగించునది.

9. పరివాహితము=రెండుపక్కలను, చామరమువలెశిరమువంచబడుటదీనిని, వలచుట మొదలగువానియం దుపయోగించునది.

8 దృష్టి భేదములు.

1. సమము; (2) ఆలోకితము; (3) సాచి; (4) ప్రలోకితము; (5) నిమీలితము; (6) ఉల్లోకితము; (7) అనువృత్తము: (8) అవలోకితము; అని యెనిమిదివిధములు—అందు

1. సమము; తప్పపాటులేకుండునట్లు, దేవతాస్త్రీలవలె,సమముగా జూచెడుచూపుసమమనబడును.

(దీనిని, నాట్యారంభము, మొదలగువానియం దుపయోగించునది.

2. ఆలోకితము=త్వరగా కనుబొమ్మలను, చక్రాకారముగా త్రిప్పి వ్యక్తముగా చూచునట్టి దృష్టి ఆలోకితమనబడును.

(దీనిని, కుమ్మరవాని చక్రముచుట్టుట, మొదలగువానియం దుపయోగించునది.)

3. సాచి=దృష్టి స్వస్థానమందే నిలిచి, కడకంటివరకు చలనక్రియ మువలన చలించుట సాచిదృష్టియనబడును.

(దీనిని అభిప్రాయము మొదలగు వానియం దుపయోగించునది.)

4. ప్రలోకితము=చూపులు రెండుప్రక్కల కడవరకుకదలించుట,

(దీనిని; సన్న జేయుట మొదలగువానియందుపయోగించునది)

5. నిమీలితము=సగముకన్నునుదెరచుట; (దీనిని ఋషి వేషము మొదలగువానియందుపయోగించునది)

6. ఉల్లోకితము=దృష్టినిపైకిప్రసరింపజేసి, క్రిందికివంచుట; (దీనిని స్వర్గాగ్రము, మొదలగువానియందుపయోగించునది,

7. అనువృత్తము=అతిశీఘ్రముగా క్రిందుమీదుగాజూచుట.

(దీనిని, కోపముతో జూచుట, మొదలగువానియం దుపయో గించునది)

8. అవలోకితము= క్రిందుగాజూచుట; దీనిని, నీడజూచుట, మొదలగువానియందుపయోగించునది.

4 గ్రీవాభేధములు.

1. సుందరి; (2) తిరశ్చీన; (3) పరివర్తిత; (4) ప్రకంపిత; అని నాలుగువిధములు. అందు—

1. సుందరిఅనగా; అడ్డముగామెడకదల్చుట.

(దీనిని స్నేహారంభము, మొదలగువానియం దుపయోగించునది.

2. తిరశ్చీన; రెండుప్రక్కల నూర్ధ్వభాగములయందు సర్పగతివలె, మెడకదలించుట. దీనిని కత్తినిదిప్పుట, మొదలగువానియం దుపయోగించునది.

3. పరివర్తిత; రెండుప్రక్కల అర్ధచంద్రాకారముగా మెడకదల్చుట; (దీనిని శృంగారనటనము మొదలగువాని యందుపయోగించునది.)

4. ప్రకంపిత; ముందువెనుకగా, పావురమువలె మెడను కదలించుట; (దీనిని, నీవనుట, మొదలగువానియం దుపయోగించునది.)


హస్తభేధములు.

అసంయుతములు, సంయుతములు అని హస్తభేధము ద్వివిధము.

28 అందు అసంయుతములు.

1. పతాకము; (2) త్రిపతాకము; (3) అర్ధపతాకము; (4) కర్తరీముఖము; (5) మయూరము; (6) అర్ధచంద్రము; (7) అరాళము; (8) శుకతుండము; (9) ముష్టి; (10) శిఖరము; (11) కపిత్థము; (12) కటకాముఖము; (13) సూచీముఖం; (14) చంద్రకల. (15) పద్మకోశము; (16) సర్పశీర్షము; (17) మృగశీర్షము; (18) సింహముఖము; (19) లాంగూలము; (20) సోలపద్మము; (21) చతురము; (22) భ్రమరము, (23) హంసాస్యము (24) హంసపక్షము; (25) సందంశము; (26) ముకుళము; (27) తామ్రచూడము (28) త్రిశూలము; అనియిరవదియెనిమిది తెరగులగును. అందు—

1. పతాకహస్తలక్షణము.



అన్ని వ్రేళ్ళను చాచి బొటనవ్రేలిని వంచిపట్టునది పతాకహస్తమని నృత్యశాస్త్రవిశారదులు చెప్పుదురు

నాట్యారంభము, మేఘము, వనము, వస్తువులను నిషేధించుట, కుచస్థలము, రాత్రి, నది, దేవసమూహము, అశ్వము, ఖండించుట, వాయువు, శయనము, గమనము, ప్రతాపము, ప్రసాదము, చంద్రిక, మిక్కిలి యెండకాయుట, తలుపుతట్టుట, ఏడువిభక్తులు, అల, వీథిలో ప్రవేశించుట, సమముగానుండుట, గంధముపూయుట, తాననుట, పంతము, ఊరకుండుటను లోపించుట, ఆశీర్వదించుట, గొప్పరాజును చూపించుట,

తాటాకు, చెంపపెట్టు, పదార్థమునుస్పృశించుట, అక్కడనే యక్కడ నేయనుట, సముద్రము, సుకృతిక్రమము, సంబోధనము, ముందుగా బోవువాడనుట, కత్తియాకృతినిజూపుట, మాసము, సంవత్సరము, వర్షము, దినము, సమ్మార్జనము, (అన్నగాతుడుచుట) ఈఅర్థములయందు ఈహస్తమువినియోగపడును.

2. త్రిపతాకహస్తలక్షణము.



ముందుచెప్పిన పతాకహస్తమందలి అనామిక అనగా చిటికినవ్రేలికి ముందువ్రేలు వంచబడునేని, యదిత్రిపతాక హస్తమగును. ఇది; కిరీటము, ఇంద్రుడు, చెక్కిలి, మకరికాపత్రిరేఖ, స్త్రీపురుషులచేరిక, అగ్నిజ్వాలపైకిలేచుట మొదలగువానికి వినియోగబడును.

3. అర్ధపతాకహస్తలక్షణము.



త్రిపతాకహస్తమందు, చిటికెనవ్రేలు, వంచబడునేనిఅర్ధపతాకహస్తమగును. ఇది, చిగురు, పలక, గట్టు, ఇద్దరినిచెప్పుట సూరికత్తి, రంపము, ధ్వజము, గోపురము, కొమ్ము వీనియందు ఈహస్తము వినియోగబడును.

4. కర్తరీముఖహస్తలక్షణము.



అర్ధపతాకహస్తమందలి, చిటికెనవ్రేలును, చూపుడువ్రేలును, బైటకిచాచబడునేనికర్తరీముఖహస్తమగును. ఇది, స్త్రీపురుషులయెడబాటు, వ్యత్యస్తస్థానము దొంగిలించుట కడకన్ను, చావు, భేదించుట, మెరపు, ఒకపానుపునందలి పడకవలనవెడబాయుట, క్రిందపడుట, తీగె, వీనియందు ఈహస్తముపయోగించును.

5. మయూరహస్తలక్షణం.



కర్తరీముఖహస్తమందు, అనామికను, అంగుష్ఠముతోఁ జేర్చి తక్కినవ్రేళ్ళను చాచిపట్టినయెడలమయూరహస్తమగును. ఇదినెమలిముఖము, తీగె, పక్షి, కొక్కొరకోట, ముంగురులు దిద్దుట, నొసలు, తిలకము, కన్నీరు, ఎగజిమ్ముట, శాస్త్రమునువ్యవహరించుట, ప్రసిద్ధి, వీనియందు ఈహస్తముప యోగించును.

6. అర్ధచంద్రహస్తలక్షణము.



పతాకహస్తమందు, అంగుష్ఠము చాచబడినయెడల, అర్ధచంద్రహస్తమగును. ఇది, కృష్ణాష్టమీచంద్రుడు, మెడపట్టిగెంటుట, దేవాభిషేకము, కంచము, పుట్టుక, మొల, చింత, తన్నుదానుచెప్పుకొనుట, ధ్యానము, ప్రార్థించుట, సలాముచేయుట, అవయవములను, వీని యందుపయోగపడును.

7. అరాళహస్తలక్షణం.



పతాకహస్తమందు, చూపుడువ్రేలు వంపబడినయెడ, అరాళహస్తమగును. ఇది, జలము, అమృతము, మొదలగువానిని త్రాగుటయందును, గాలియందును, ఈహస్త ముపయోగబడును.

8. శుకతుండహస్తలక్షణము.



ముందుజెప్పిన అరాళహస్తమందు, అనామికవంపబడు నేని శుకతుండహస్తమగును;—ఇది సదాశివునివలన, పార్వతీదేవికిన్ని, ప్రణయకలహము గలిగినప్పుడు, పార్వతీదేవియందు పుట్టెను. (ఇది బ్రహ్మాస్త్రము, మొగ ముతుద, వంకర, వస్తువులమార్పు, భిందవాలము, ఆయుధము, దాటుట, కలహము, ప్రీతిలేమి, ప్రణయకలహము, అభిప్రాయము, విదుపు, ఈటె, చిలుక, గోరువంకలను జూచుట, ఉగ్రభావము, మర్మోక్తి, నడవబోవువిషయము, తామ్రవర్ణము, వీనియందీహస్తముపయోగించును.

9. ముష్టిహస్తలక్షణం.



నాలుగువ్రేళ్లనుజేర్చి, యఱచేతిలోనికివంచి, అంగుష్టము ను మీదజేర్చునెడ, ముష్టిహస్తమగును; ఇది, స్థిరమనుట, సిగపట్టుట, దృఢత్వము, పదార్థముల నుంచుకొనుట, జగడము, వీనియందు, యీహస్తముపయోగించును.

10. శిఖరహస్తలక్షణం.



ముందుజెప్పిన ముష్టిహస్తమందు, అంగుష్టమును పొడవుగానెత్తినయెడ శిఖరహస్తమగును:—దీనిని, మన్మథుడు, ధనస్సు, స్తంభము, శబ్దముతేము, [illegible], తర్పణము, పెదవి, పెనిమిటి, దంతము, ప్రశ్నించుట, ప్రశ్న చేయుట, అవయవము, లేదనుట, తలచుట, నీచ్చుట, ఇతరాభినయము, నడికట్టు, కౌగలింత, ప్రియుడు, శక్త్యాయుధము, తోమరాయుధము, వానిని ప్రయోగించుట, ఘంటానాదము వీనియందుపయోగించును.

11. కపిత్థహస్తలక్షణం.



ముందు జెప్పిన శిఖర హస్తాంగుష్ఠమందు, చూపుడువ్రేలు వంపబడునేని కపిత్థహస్తమగును:—దీనిని, లక్ష్మీదేవియందును, సరస్వతియందును, చుట్టుట, తాళమును పట్టుట, పాలుపిదుకుట, కాటుకపెట్టుకొనుట, పూలచెండ్లుధరించుట, కొంగుమొదలగు వానిని పట్టుకొనుట గుడ్డముసుగు వేసుకొనుట, ధూపదీపార్చనము, వీనియందు, ఈహస్తముపయోగింపబడును:—

12. కటకాముఖహస్తలక్షణము.



ముందుచెప్పినకపిత్థహస్తమందు, చూపుడువ్రేలును నడిమివ్రేలితోను, బొటనవ్రేలితోను చేర్చపట్టబడునేని కటకాముఖహస్తమగును దీనిని, పువ్వులుకోయుట, ముత్యాలదండ, పూలదండలుధరించుట, బాణమును మెల్లగా ఆకర్షించుట, ఆకుమడుపులిచ్చుట, కస్తూరిమొదలగుద్రవ్యములనుకలుపుట. వాసనద్రవ్యములుచేర్చుట, మాట, చూపు, వీనియందీహస్త ముపయోగపడును.

13. సూచీముఖహస్తలక్షణము.



ముందుచెప్పిన కటకాముఖహస్తమునందలి, చూపుడు వ్రేలుపొడవుగా చాపబడినయెడల సూచీముఖహస్తమగును దీనిని. ఒకటిఅను అర్థము, పరబ్రహ్మము, తలపు, నూరుఅనుట, సూర్యుడు, నగరము, లోకములనుఅర్థము, అల్లనుట, ఎవడు, ఎవతె, ఏదీఅనుట, వాడు, ఆమె, అదియనుట, విసనకఱ్ఱ వెరపించుట, కృశించుట. సలాక, శ్లేష్మము, ఆశ్చర్యపడుట, జడనుచూపుట, గొడుగు, నేర్పరితనము, మాపులతనుట, నాగారు, భేరీవాయించుట, కుమ్మరవానిచక్రముతిరుగుట, బండిచ

క్రిము సమూహము, వివరించుట, సాయంకాలము వీనియందీహస్తము ప్రయోగపడును.

14. చంద్రికలాహస్తలక్షణము.



ముందు చెప్పిన సూచీహస్తమందు, బొటనవ్రేలిని, విడిగావుంచినయెడల చంద్రికలాహస్తమగును, ఈచంద్రికలాహస్తము కలామాత్రు చంద్రునియందు ప్రయోగించును.

15. పద్మకోశహస్తలక్షణం



అయిదువ్రేళ్ళను ఎడముగాచాచి, కొంచెమువంచి అరచేయిపల్లమగునట్లుపట్టబడునెడ, పద్మకోశహస్తమగును; దీనిని, మారేడుపండు, వెలగపండు, స్తనములు, వటుత్రివ పువ్వుచెండు, అల్పాహారము, పూమొగ్గ, మామిడిపండు పూలవాన, పూలగుత్తి, మొదలగునది. వంకెనపువ్వు, ఘంటారూపమ్మునుజూపుట, పాములపుట్ట, నల్లకలువ, గుచ్ఛము, వీనియందీ హస్తముప్రయోగపడును.

16. సర్పశీర్షహస్తలక్షణము.



పతాకహస్తముయొక్క అరచెయ్యికొంచెము పల్లముగావంపబడినయెడల, సర్పశీర్షహస్తమగును. దీనిని, గంధము, పాము, మెల్లగాననుట, నీళ్ళుచిలకరించుట, పోషించుట మొదలగునవి, దేవర్షితర్పణములు, ఏనుగుకుంభస్థలమునుచరచుట, జెట్టీలుభుజముచరచుట, వీనియందీహస్తముప్రయోగపడును.

17. మృగశీర్షహస్తలక్షణం.



ముందుజెప్పిన సర్పశీర్షహస్తమందలి, చిటికెనవ్రేలును, బొటనవ్రేలును చాచబడునేని, మృగశీర్షహస్తమగును, దీనిని, స్త్రీవిషయము, చెక్కిలి, క్రమము, మర్యాద, వెరపు, వాదు, అలంకారము, ఉనికిపట్టు విబూదిపెట్టుకొనుట, ఎదురెదురు, ముగ్గు, ఇల్లు, కాళ్ళుపిసుకుట, అన్నిటినికూర్చుట, గొడుగుపట్టుకొనుట, అడుగుపెట్టుట, మెట్టు, ప్రియులనుబిలుచుట, తిరుగుట, వీనియందీహస్తముపయోగించును.

18. సింహముఖహస్తలక్షణం.



నడిమివ్రేలు, ఉంగరమువ్రేలు, ఈరెండువ్రేళ్లకొనలను, బొటనవ్రేలితోజేర్చి, తక్కినవ్రేళ్లనుచాచి, పట్టినయెడ, సింహముఖహస్తమగును; దీనిని, పగడము, ముత్యము, మంచివాసన, ముంగురులుదిద్దుట, నీటిబొట్టు, వినుట, (రొమ్ముననిలిపినయెడ) మోక్షవిషయము. హోమము, కుందేలు, ఏనుగు, దర్భనువిదలించుట, తామరపూలదండ, సింహముయొక్క మొగము, వైద్యుడుమందువండుటను శోధించుట, వీనియందీహస్తముపయోగించును.

19. లాంగూలహస్తలక్షణం.



పద్మకోశహస్తమందు ఉంగరపువ్రేలు వంచిపట్టినయెడ లాంగూలహస్తమగును; దీనిని, గజనిమ్మపండు, పదుచులచన్నులు, చకోరము, వాసనగల యెఱ్ఱకలువ, పోక, చిరుగజ్జెలు, రసగుండు, మొదలగునవి. చాతకిపక్షి వీనియందీహస్తముపయోగపడును.

20. సోలపద్మహస్తలక్షణం.



చిటికెనవ్రేలు మొదలగు వ్రేళ్ళు, సందులుగలవిగా త్రిప్పిపట్టినయెడ సోలపద్మహస్తమగును; దీనిని, వికసినతామర, తిరుగుడు, వెలగపండు, చన్ను, ఎడబాటు, అద్దము, పూర్ణచంద్రుడు, అందమైనపాత్రము, కొప్పు, మేడమీదియిల్లు, ఊరు, ఎత్తు, కోపము, చెరువు, బండి, చక్రవాకపక్షి, కలకలధ్వని, మెప్పు వీనియందీహస్తముపయోగపడును.

21. చతురహస్తలక్షణం.



తర్జనిమొదలైన మూడువ్రేళ్ళనుజేర్చి చాచి, అంగుష్టమును, అనామికమూలమునందడ్డముగనుంచి పట్టునది చతుర హస్తమగును. కస్తూరి, కొంచెమనుట, బంగారు, రాగి మొదలగు లోహములు, తడి, ఖేదము, రసమునుత్రాగుట, మెల్లగనడచుట, తునుక, ఎత్తుపీట, నేయి, నూనె, మొదలగు ద్రవ్యవస్తువులు. వీనియందీ హస్తముపయోగించును.

22. భ్రమరహస్తలక్షణం.



నడిమివ్రేలిచేత, బొటనవ్రేలిని, తాకి, చూపుడువ్రేలినివంచి, తక్కిన రెండువ్రేళ్ళను చాచిపట్టినయెడల భ్రమర హస్తమగును. తుమ్మెద, చిలుక, యోగాభ్యాసము, బెగ్గురుపక్షి, కోయిలమొదలగు పక్షులు వీనియందీహస్తముపయోగించును.

23. హంసాస్యహస్తలక్షణము.



నడిమివ్రేలు మొదలుమూడువ్రేళ్లను, ఎడముగలవిగా, చాచి, చూపుడువ్రేలిని, బొటనవ్రేలితో చేర్చిపట్టిన యెడల హంసాస్య హస్తమగును; బొట్టుపెట్టుట, ఉపదేశము, నిశ్చయము, గగుర్పాటు, ముత్యముమొదలైనవి, చిత్రింపవ్రాయుట, అడపయీగ, నీటిబొట్టు దీపపువొత్తినెగసనద్రోయుట, ఒరయుట, శోధించుట మల్లెమొగ్గలుమొదలైనవి, గీతగీయుట, పూలదండ, చూపించుట, నేనేబ్రహ్మమనుట, లేదనుట, ఒరసిచూడదగినవస్తువులను భావించుట, సిద్ధముగానున్నదనుట, వీనియందీహస్తముపయోగించును.

24. హంసపక్షహస్తలక్షణము.



సర్పశీర్షహస్తమునందలి చిటికెనవ్రేలిని చాచి, పట్టినయెడ హంసపక్షహస్తమగును. ఆరు అనెడిలెక్క, కట్టకట్టుట, గోటినొక్కుగురుతు, ఏదేనొక పనిచేయుట, వీనియందీహస్తముపయోగించును.

25. సందంశహస్తలక్షణము.



ముందుచెప్పినపద్మకోశహస్తమువ్రేళ్లను, మాటిమాటికి చేర్చివిడిచి పట్టినయెడ సందంశహస్తమగును. త్యాగమిచ్చుట, బలియిచ్చుట, పుండు, పురుగు, మనస్సునందలి భయము, అర్పించుట, అయిదుఅనుట, వీనియందీహస్తముపయోగించును.

26. ముకుళహస్తలక్షణము.



అయిదువ్రేళ్ళనుజేర్చి, యెదుట చూపునట్లు పట్టబడునది ముకుళహస్తమనబడును. కలువపువ్వు, మన్మథుడు, భోజనము చేయుట, ముద్రిలుధరించుట, బొడ్డు, అరటిపువ్వు, వీనియందిహస్తముపయోగపడును.

27. తామ్రచూడహస్తలక్షణం.



ముకుళహస్తమునందలి తర్జనీవ్రేలును వంచిపట్టినయెడల తామ్రచూడహస్తమగును, కోడిమొదలైనవి, కొంగ, ఒంటె, దూత, వ్రాయుట, వీనియందీహస్తముపయోగించును.

28. త్రిశూలహస్తలక్షణము.



బొటనవ్రేలిని, చిటికెనవ్రేలినివంచి, తక్కినవ్రేళ్ళను చాచి పట్టినయెడ, త్రిశూలహస్తమగును. దీనిని, మారేడుపత్రి, మూటకూడిక. వీనియందు ఈహస్తము వినియోగించును.

☞ ఈచెప్పబడినయిరువది యెనిమిది హస్తములును అసంయుతహస్తములనబడును- ఈహస్తములయుపయోగార్థములు వేస్వారం... హో అన్ని హస్తభేదములుగలవు అని చెప్పెదరు.

గ్రీవాన్తరే ఊర్ణనాభ హస్త లక్షణము.

పద్మకోశహస్తము వ్రేళ్ళను వంచిపట్టినయెడ ఊర్ణనాభహస్తమగును, ఇదిపూర్వకాలమందు నృసింహస్వామి, హిరణ్యకశిపుని, రొమ్మును నఖములచేత చీల్చునపుడు, నృసింహస్వామివలన బుట్టెను. క్షత్రియజాతి. ఋషి శార్దూలకుడు, రక్తవర్ణము, ఆదికూర్మము, అధిదేవత, తలగోకుకొనుట, దొంగతనము, కోతి, నరసింహుడు, మృగముఖము, సింహము, తాబేలు, కొండగోగు, స్తనము, భయము, క్షత్రియజాతి, ఎఱ్ఱవన్నె, సాలెపురుగు వీనియందు ఈహస్తము చెల్లును.

గ్రన్థాన్తరే బాణహస్త లక్షణం.

చూపుడువ్రేలు మొదలు మూడువ్రేళ్లను చేర్చి, బొటనవ్రేలిని, కొంచెమువోకునట్లు, చిటికెనవ్రేలిని చాచి పట్టినయెడల బాణహస్తమగును; ఇది, ఆరులని లెక్కపెట్టుటయందును, నాట్యనృత్యమునందును వినియోగించును.

గ్రీవాన్తరే అర్ధసూచికహస్త లక్షణం.

కపిత్థహస్తపు చూపుడువ్రేలు పొడవుగాఎత్తి పట్టబడినయెడల అర్ధసూచికహస్తమగును; మొలక, పక్షిపిల్ల మొదలగునది. పెద్దపురుగు వీనియందీహస్త మువయోగించును.

అథ చతుర్వింశతి సంయుతహస్తానిరూప్యతే

సంయుతహస్తములు 24 విధములు.

1 అంజలి; 2 కపోతము, 3 కర్కటము, 4 స్వస్తికము, 5 డోల. 6 పుష్పపుటము; 7 ఉత్సంగము, 8 శివలింగము, 9 కటకావర్ధనము, 10 కర్తరీస్వస్తికము, 11 శకటము, 12 శంఖము, 13 చక్రము, 14 సంపుటము, 15 పాశము, 16 కీలకము, 17 మత్స్యము, 18 కూర్మము, 19 వరాహము, 20 గరుడము, 21 నాగబంధము, 22 ఖట్వా, 23 భేరుం

డము, 24 అవహిత్థము, అనునీ యిరువదినాలుగు హస్తములు, సంయుత హస్తములని భరతశాస్త్రమునందు చెప్పబడియున్నది.

☞ రెండు అసంయుతహస్తములను జేర్చి పట్టినయెడల నొకసంయుతహస్తమవును. అసంయుతహస్తములకు ఉత్పత్తి, జాతి, ఋషి మొదలగునవి ఒకటిగానేయుండినను, అధిదేవతలుమాత్రము భేదపడియుండును.

1. అంజలిహస్తలక్షణం.

రెండు పతాకహస్తములను అరచేతిలోజేర్చిన నది అంజలిహస్తమగును. దీనిని, దేవతలకును, గురువులకును, బ్రాహ్మణులకును, నమస్కారముచేయుటయందు ఈహస్తము చెల్లును. అందు, దేవతలకు మ్రొక్కునపుడు శిరస్సునందును, గురువుకు మ్రొక్కునపుడు ముఖమందును, బ్రాహ్మణులకు మ్రొక్కునపుడు రొమ్మునందును క్రమముగా నొప్పును. మరియు, నమస్కరించుట, వినయముతో వంగుట, తాళము వేయుట, శివస్వరూపమును నిరూపించుట, ఏమిచేయుదునని యనుట ధ్యానముచేయుట వీనియందు ఈహస్తము చెల్లును.

2. కపోతహస్తలక్షణం.

ముందుజెప్పిన అంజలిహస్తము మొదలుతుదలు, పార్శ్వభాగములు చేరియుండ పట్టబడినయెడల కపోతహస్తమగును; దీనిని, ప్రమాణము, పెద్దలతో మాటలాడుట, వినయముతో నొప్పుకొనుట, వీనియందు ఈహస్తము చెల్లును.

గ్రంథాన్తరసకపోతహస్తలక్షణం.

అంజలిహస్తము, ఎడమైనవ్రేళ్ళుగలదిగా బట్టినయెడల కపోతహస్తమగును. దీనిని, అంగీకారము, టెంకాయ, పోక, వృక్షము మొదలగునవి, అరటిపూవు, చలి, అమృతము, వస్తువునుసంగ్రహించుట వంపుటము, మాతఫలము, వీనియందీహస్తముపయోగించును.

3. కర్కటహస్తలక్షణం

ముందుజెప్పిన కపోతహస్తమందు, వ్రేళ్లువ్రేళ్లసందునను, వ్రేళ్ళుజొప్పించి, వెలికిగాని, లోపలికిగాని, చాచినట్టుపట్టునెడల కర్కటహస్తమగును. దీనిని, గుంపునుజూచుట, లావైనదానిని జూచుట, శంఖనాదముజేయుట, దేహాలస్యము పోగొట్టుకొనుట, చెట్టుకొమ్మనువంచుట, వీనియందుపయోగించును.

గ్రంథాంతరస్థకర్కటహస్తలక్షణం.

ఊర్ణనాభహస్తముయొక్క వ్రేళ్లసందులందు, రెండవచేతివ్రేళ్ళనుజొప్పించి పట్టినయెడల కర్కటహస్తమగును; దీనికివిష్ణువు అధిదేవత. దీనిని, [illegible]ములాడుట, ఆవులింత, కొట్టుట, ఎండ్రికాయ, శంఖమును ఊదుట స్త్రీలు మెటికెలువిరుచుట, వీనియందుపయోగించును.

4. స్వస్తికహస్తలక్షణం.

రెండుపతాకములయందలి మణికట్టులను జేర్చిపట్టినయెడల స్వస్తికహస్తమగును. (మొసలినిదెలుపుట, భయముతో మాట్లాడుట పొగడుట, వాదమాడుట, వీనియందీహస్తముపయోగించును.)

5. డోలాహస్తలక్షణం.

రెండు పతాకహస్తములను తొడమీదికి వ్రేలునట్లు పట్టినయెడల డోలాహస్తమగును; ఇది నాట్యారంభమునందు వినియోగింపదగినదని, నాట్యశాస్త్రజ్ఞులు చెప్పుదురు.

గ్రంథాంతరస్థడోలాహస్తలక్షణం.

పతాకహస్తములు ఇరుపార్శ్వములందు వ్రేలునట్లు పట్టినయెడల డోలాహస్తమగును. దీనికి దేవతసరస్వతి, దీనిని మోహము మూర్ఛ, మదము, ఆలస్యము, విలాసము మొదలగు వాటికి పట్టవచ్చును.

6. పుష్పపుటహస్తలక్షణం.

రెండుసర్పశీర్షహస్తములయొక్క మణికట్టు మొదలు చిటికెన వ్రేలివరకుగల అరచేతి వెలుపలభాగములను జేర్చిపట్టినయెడల పుష్పపుటహస్తమగును, దీనిని కర్పూరహారతి, బిడ్డలు, పండ్లు, మొదలైనవానినిదీసికొనుట, సంధ్యాకాలమందు అర్ఘ్యప్రదానముజేయుట మంత్రపుష్పమిచ్చుట వీనియందీ హస్తముపయోగించును-

గ్రంథాంతరస్థ పుష్పపుటహస్తలక్షణం.

సర్పశీర్షహస్తము యొక్క పార్శ్వమందు రెండవచేతిసర్పశీర్షమును జేర్చిపట్టినయడల పుష్పపుటహస్తమగును దీనికి కిన్నరేశ్వరుండు అధిదేవత పుష్పాలు. ధాన్యము పండ్లు మొదలుగునవి ఇచ్చి పుచ్చుకొనుట యందును అర్ఘ్యప్రదానమునందును యీహస్తముపయోగపడెను.

7. ఉత్సంగహస్తలక్షణం.

రెండు మృగశీర్షహస్తములను మూపులపైకేటట్లు పట్టినయెడల ఉత్సంగ హస్తమగును కౌగలింత, సిగ్గు, భుజకీర్తులు మొదలగువానిని జూపుట, బాలురనుశిక్షించుట, వీనియందు ఈహస్తముపయోగించును.

గ్రంథాంతరస్థ ఉత్సంగహస్తలక్షణం.

అరాళహస్తములను మూపులయందుజేర్చి పట్టినెడ ఉత్సంగహస్తమనబడును. అగ్నిదేవత, గౌతముడు ; కౌగిలింత. సిగ్గు. అంగీకారము, చలి, మేలనుట, చన్నులనుకప్పుట మొదలగువానియం దీహస్తముపయోగించును.

8. శివలింగహస్తలక్షణం.

ఎడమచేతి అర్ధచంద్రహస్తమందుశిఖరహస్తముంచబడెనేని శివలింగహస్తమగును, ఇది శివలింగముజూపుటయందుపయోగించును.

9. కటకావర్ధనహస్తలక్షణం.

కటకాముఖహస్తములు రెండును మణికట్లు స్వస్తికముగాజేర్చి పట్టినయెడల, కటకావర్ధన హస్తమగును; పట్టాభిషేకము పెండ్లి దీవన వీనియందీహస్త ముపయోగించును.

గ్రంథాంతరస్థకటకావర్ధన హస్తలక్షణం.

కటకాముఖహస్తములను స్వస్తికముగా పట్టినయెడల కటకావర్ధనహస్తమగును; ఇది, విచారము, శృంగారము, కోపసమాధానము, జక్కిణిఅను ఆట, కోలాటము, నిశ్చయము, వీనియందీహస్త ముపయోగించును.

10. కర్తరీస్వస్తిక హస్తలక్షణము.

కర్తరీముఖహస్తములను స్వస్తికాకారముగాబట్టినయెడల కర్తరీస్వస్తికహస్తమగును. ఇది చెట్టుకొమ్మలు పర్వతశిఖరము, వృక్షములు వీనియందీహస్తముపయోగించును.

11. శకటహస్తలక్షణము.

భ్రమరహస్తములు రెండును బొటనవ్రేలిని నడిమివ్రేలినిచాచిపట్టినయెడల శకటహస్తమగును. ఇదిరాక్షసులు మొదలైనవారల అభినయమునందు చెల్లును.

12. శంఖహస్తలక్షణం.

శిఖరహస్తములోపలియంగుష్టముతో రెండవచేతియంగుష్టమును జేర్చి తక్కిన వ్రేళ్ళను ఆశిఖరహస్తములపైకి చాచిపట్టినయెడల శంఖహస్తమగును; ఇది శంఖము మొదలైన వానియందుపయోగించును.

13. చక్రహస్తలక్షణం.

అర్ధచంద్రహస్తములను అడ్డముగా రెండుఅరచేతులను జేర్చి పట్టినయెడల చక్రహస్తమగును. ఇదిచక్రార్థమందు చెల్లును.

14. సంపుటహస్తలక్షణం.

ముందుజెప్పిన చక్రహస్తపు వ్రేళ్లనుముడిచి పట్టినయెడల సంపుట హస్తమగును.

ఇది, వస్తువులును దాచుటయందును, ముసువబడిన దానియందును ఈహస్తముచెల్లును.

15. పాశహస్తలక్షణము.

సూచీహస్తముల చూపుడువ్రేళ్ళనువంచిచేర్చిపట్టినయెడల పాశహస్తమగును. పరస్పరకలహములందును, త్రాటియందును, సంకెలయందును ఈహస్తముచెల్లును.

16. కీలకహస్తలక్షణం.

మృగశీర్షహస్తముల చిటికెనవ్రేలునువంచి చేర్చిపట్టినయెడల కీలక హస్తమగును. స్నేహమందును ప్రియవచనమునందును ఈహస్తముపయోగించును.

17. మత్స్యహస్తలక్షణము.

పతాకహస్తములు ఒకటిమీదనొకటిగజేర్చి చిటికెనవ్రేళ్ళను బొటనవ్రేళ్ళను, కొంచెముచాచిపట్టినయెడల మత్స్యహస్తమగును ఇది మత్స్యావతారమునందు చెల్లును.

18. కూర్మహస్తలక్షణం.

చక్రహస్తము మొనవ్రేళ్ళనువంచి చిటికెనవ్రేలినిబొటనవ్రేలిని చాచిపట్టినయెడల కూర్మహస్తమగును.

ఇది తాబేటియొక్క అర్థమునందు ఉపయోగించును.

19. వరాహహస్తలక్షణం.

మృగశీర్షహస్తమును ఒకటిమీదనొకటిజేర్చి చిటికెన బొటన వ్రేళ్ళనుకూడ బట్టబడినయెడల వరాహహస్తమగును. ఇది పందియొక్క అర్థమందు వినియోగించును.

20. గరుడహస్తలక్షణం.

అర్థచంద్రహస్తములు రెండును అడ్డముగాబొటనవ్రేళ్ళుచేరిక తోపట్టబడినయెడల గరుడ హస్తమగును. ఇది గరుడని అర్థమందుపుప యోగించును.

21. నాగబంధహస్తలక్షణము.

రెండుసర్పశీర్ష హస్తములు మనికట్టులుచేర్చిపట్టినయెడల నాగ బంధహస్త మగును. ఇదిపాములపెనసంటి రతిబంధమందును, పాములపె నయందును, పొందరిండ్లనుజూపుట యందును అధర్వణమంత్రమునందు ను ఈహస్తముపయోగించును.

22. ఖట్వాహస్తలక్షణం.

చతురహస్తముపైచతురహస్తమువుంచి చూపుడువ్రేలిని బొట నవ్రేలిని చాచిపట్టినయెడల ఖట్వాహస్తమగును ఇది మంచము మొదలై నవానియందుపయోగించును.

23. భేరుండహస్తలక్షణము.

కపిత్థహస్తములు రెండుమనికట్టులతోను జేర్చిపట్టబడినయెడల భేరుండ హస్తమగును ఇది భేరుండపక్షిదంపతులయందుపయోగించును.

24. అవహిత్థహస్తలక్షణం.

రెండుఅలపద్మహస్తములు, రొమ్మునకెదురుగా బట్టబడినయెడ ల అవహిత్థ హస్తమగును; ఇది శృంగారనటనము, పుట్టచెండును పట్టు ట, స్తనముయొక్క అర్థము వీనియం దుపయోగించును.

గ్రంథాంతరస్థావహిత్థలక్షణం.

శుకతుండహస్తములు క్రిందినుండి, హృదయాభిముఖముగబట్ట బడినయెడల అవహిత్థహస్తమగును ఇదిబలహీనత, దేహము చిక్కు

ఉటుండుట, సంతోషము, చిక్కనది, వీనియందీహస్తముపయోగించును.

ఈవిధముగా సంయుత హస్తములయొక్క నామలక్షణములు చెప్పబడియెను.

బాంధవ్యహస్తములు.

1. దంపతీహస్తలక్షణం.

ఎడమచేత శిఖరహస్తమును, కుడిచేతమృగశీర్ష హస్తమును పట్టినయెడల దంపతీహస్తమగును భార్యాభర్తలయందు ఈహస్తముపయోగించును.

2 మాతృహస్తలక్షణం.

ఎడమచేత, అర్ధచంద్రహస్తమును, కుడిచేతసందంశహస్తమును, నాభికెదురుగాపట్టి ఆహస్తమునుద్రిప్పి, పిమ్మట వామహస్తమందు స్త్రీహస్తమును బట్టినయెడల, మాతృహస్తమగును. తల్లికిని కొమార్తెకును ఈహస్తముపయోగించును.

3. పితృహస్తలక్షణం.

ముందుచెప్పినమాతృహస్తము కొనయందు కుడిచెయ్యి శిఖర హస్తముగాబట్టబడినయెడల పితృహస్తమగును.

తండ్రియందును అల్లునికిన్ని ఈహస్తముపయోగించును.

4. శ్వశ్రూహస్తలక్షణం.

కంఠమందు హంసాస్యహస్తమునుంచి, కుడిచేత బట్టబడిన సందంశహస్తమును నాభికెదురుగాద్రిప్పి ఎడమచేత స్త్రీహస్తమునుపట్టిన యెడల శ్వశ్రుహస్తమగును ఈహస్తము అత్తకుచెల్లను.

5. శ్వశురహస్తలక్షణం.

ముందుచెప్పబడిన శ్వశ్రుహస్తముకుడిచేత్తు శిఖరహస్తముగలుగబట్టబడినయెడల శ్వశురహస్తమగును ఈహస్తము మామకుచెల్లును.

6. భర్తృభ్రాతృ హస్తలక్షణం.

ఎడమచేతశిఖరహస్తమునుబట్టి రెండుపార్శ్వములయందును కుడిచేత కర్తరీముఖహస్తము పట్టినయెడల భర్తృభ్రాతృహస్తమగును ఇది పెనిమిటితోడబుట్టినవారియందుపయోగించును.

7. ననన్దాహస్తలక్షణం.

ముందుజెప్పబడిన భర్తృభ్రాతృహస్తముపట్టినపిదప స్త్రీహస్తము దక్షిణహస్తమందుపట్టినయెడల ననన్ధాహస్తమగును, ఈహస్తము ఆడుబిడ్డయందుపయోగించును.

8. జ్యేష్ఠకనిష్ఠభ్రాతృలక్షణం.

మయూరహస్తము ముందుప్రక్కను వెనుకప్రక్కను బట్టినయెడల జ్యేష్ఠభ్రాతృ కనిష్ఠభ్రాతృహస్తమగును. ఈహస్తము అన్నదమ్ములయందుపయోగించును.

9. స్నుషాహస్తలక్షణం.

మునుజెప్పినజ్యేష్ఠా కనిష్ఠహస్తమునుపట్టి పిమ్మటకుడిచేత స్త్రీహస్తమును పట్టినయెడల స్నుషాహస్తమగును. ఈహస్తము కోడలియందుపయోగించును.

10. భర్తృహస్తలక్షణం.

కంఠమందు హంసాస్యహస్తములనుంచి కుడిచేతశిఖరహస్తము పట్టినయెడల భర్తృహస్తమగును ఈహస్తము మగనియందుపయోగించును.

11. సపత్నీహస్తలక్షణం.

పాశహస్తమునుచూపి రెండుచేతులయందును స్త్రీహస్తములనుపట్టినయెడల సపత్నీహస్తమగును. ఈహస్తముసవతియందుపయోగించును.

ఈరీతిగాపదునొకండు బాంధవ్యహస్తములు చెప్పబడినవి. ఇంకను చెప్పబడని బంధువులకు వారివారి క్రియల ననుసరించి హస్తములను తెలుసుకోవలయును.

దశావతారహస్తములు.

1. మత్స్యావతారహస్తలక్షణం.

మత్స్యహస్తమును జూపి రెండు త్రిపతాకహస్తములను భుజశిరస్సులకు సమముగాబట్టినయెడల మత్స్యావతారహస్తమగును. ఇది మత్స్యావతారము కుపయోగించును.

2. కూర్మావతారహస్తలక్షణం.

కూర్మహస్తమునుజూపి భుజశిరస్సులకు సమముగా త్రిపతాకహస్తములు పట్టినయెడల కూర్మావతారహస్తమగును. ఇది కూర్మావతారము కుపయోగించును.

3. వరాహావతారహస్తలక్షణం.

వరాహహస్తమునుజూపి, పిరుదులయందు హస్తములనుంచునెడ వరాహావతారహస్తమగును; ఇది వరాహావతారము కుపయోగించును.

4. నృసింహావతారహస్తలక్షణం.

ఎడమచేత సింహముఖహస్తమును, కుడిచేత, పతాకహస్తమును బట్టిన యెడల నృశింహావతార హస్తమగును. ఇది నృశింహావతారము కుపయోగించును.

5. వామనావతారహస్తలక్షణం.

మీదుగాను క్రిందుగాను ఎడమకుడిచేతులచే రెండుముష్టిహస్తములు పట్టినయెడల వామనావతార హస్తమగును.

ఈహస్తము వామనావతారము కుపయోగించును.

6. పరశురామావతార హస్తలక్షణం.

ఎడమచేతిని నడుమునందుంచి, కుడిచేత అర్ధపతాకహస్తమునుబట్టినయెడల పరశురామావతార హస్తమగును.

ఈహస్తము, పరశురామావతారము నుపయోగించును.

7. రఘురామావతారహస్తలక్షణం.

కుడిచేత కపిత్థహస్తమును, ఎడమచేత శిఖరహస్తమును క్రిందుమీదులుగా పట్టినయెడల రామచంద్రావతార హస్తమగును.

8. బలరామావతార హస్తలక్షణం.

కుడిచేత పతాకహస్తమును, ఎడమచేత ముష్టిహస్తమును పట్టినయెడల బలరామావతార హస్తమగును.

9. కృష్ణావతారహస్తలక్షణం.

రెండు మృగశీర్షహస్తములు భుజశిరస్సుల సమీపమున ఎదురెదురుగా పట్టబడినయెడల కృష్ణావతారహస్తమగును.

10. కల్క్యావతారహస్తలక్షణం.

కుడిచేత పతాకహస్తమును, ఎడమచేత త్రిపతాకహస్తమును బట్టినయెడల కల్క్యావతారహస్తమగును.

రాక్షసహస్తలక్షణం.

రెండు చేతులచేముఖమునందు శకటహస్తము పట్టబడెనేని రాక్షసహస్తమగును.

చతుర్వర్ణహస్తములు.

1. బ్రాహ్మణహస్తలక్షణం.

రెండు శిఖరహస్తములను బట్టి కుడిచేత అడ్డముగా జంద్యము నుజూపునెడ బ్రాహ్మణహస్తమగును.

2. క్షత్రియహస్తలక్షణం.

ఎడమచేత శిఖరహస్తమును అడ్డముగాబట్టి, కుడిచేతపతాక హస్తము బట్టినయెడల క్షత్రియహస్తమగును.

3. వైశ్యహస్తలక్షణం.

ఎడమచేత హంసాస్యహస్తమును, కుడిచేత కటకాముఖహస్త మును పట్టినయెడల వైశ్యహస్త మగును.

4. శూద్రహస్తలక్షణం.

ఎడమచేత శిఖరహస్తమును కుడిచేత సూచీహస్తమును, పట్టి నయెడల శూద్రహస్తమగును.

☞ పదునెనిమిదిజాతులకు, వారివారి క్రియలచే అందులకుత గినట్లు హస్తములు విన్యాసము చేసుకొనవలయును!

దేవతల హస్తలక్షణములు.

1. బ్రహ్మహస్తలక్షణం.

ఎడమచేత చతురహస్తమును, కుడిచేతహంసాస్యహస్తమును, బట్టినయెడల బ్రహ్మహస్త మగును.

2. శమ్భుహస్తలక్షణం.

ఎడమచేత, చతురహస్తమును, కుడిచేత త్రిపతాకహస్తమును బట్టినయెడల శంభుహస్తమగును.

3. విష్ణుహస్తలక్షణం.

రెండుచేతులను త్రిపతాకహస్తములు పట్టినయెడల విష్ణుహ స్తమగును.

4. సరస్వతీహస్తలక్షణం.

కుడిచేత సూచీహస్తమును ఎడమచేత అర్ధచంద్రహస్తము ను పట్టినయెడల సరస్వతీహస్తమగును.

5. పార్వతీహస్తలక్షణం.

కుడి యెడమచేతులను మీదుకిందులు చేసి, అర్ధచంద్రహస్తములుగా పట్టినయెడల అభయవరదహస్తములగును. అవియే పార్వతీహస్తమగును.

6. లక్ష్మీహస్తలక్షణం.

బాహుమూలమందు రెండుకపిత్థహస్తములు పట్టినయెడల లక్ష్మీహస్తమగును.

7. విఘ్నేశ్వరహస్తలక్షణం.

ఎదురెదురుగాను రెండుకపిత్థహస్తములు పట్టినయెడల విఘ్నేశ్వరహస్తమగును.

8. షణ్ముఖహస్తలక్షణం.

ఎడమచేతియందు త్రిశూలహస్తమును, కుడిచేతియందు శిఖరహస్తమును బంశవుగా బట్టినయెడల షణ్ముఖహస్తమగును.

9. మన్మథహస్తలక్షణం.

ఎడమచేతియందు శిఖరహస్తమును, కుడిచేతియందు కటకాముఖహస్తమును బట్టినయెడల మన్మథహస్తమగును.

10. ఇంద్రహస్తలక్షణం.

రెండు త్రిపతాకహస్తముల మణికట్టులను చేర్చిపట్టునెడ ఇంద్రహస్తమగును.

11. అగ్నిదేవహస్తలక్షణం.

కుడిచేతియందు త్రిపతాకహస్తమును, యెడమ చేతియందు లాంగూలహస్తమును బట్టినయెడల అగ్నిదేవహస్తమగును.

12. యమహస్తలక్షణం.

ఎడమచేతియందు పాశహస్తమును, కుడిచేతియందు, సూచీహస్తమును బట్టినయెడల యమహస్తమగును.

13. నైఋతిహస్తలక్షణం.

ఖట్వాహస్తమును, శకటాహస్తమును బట్టితే నైఋతిహస్తమగును.

14. వరుణహస్తలక్షణం.

కుడిచేతియందు పతాకహస్తమును, ఎడమచేతియందు శిఖరహస్తమును బట్టినయెడల వరుణహస్తమగును.

15. వాయువహస్తలక్షణం.

కుడిచేతియందు అరాళహస్తమును, ఎడమచేతియందు అర్ధపతాకహస్తమును బట్టినయెడల వాయుహస్తమగును.

16. కుబేరహస్తలక్షణం.

ఎడమచేతియందు పద్మహస్తమును, కుడిచేతియందు గదాహస్తమును బట్టినయెడల కుబేరహస్తమగును.

నవగ్రహహస్తములలక్షణం.

1. సూర్యదేవతాహస్తలక్షణం.

భుజశిరస్సుల సమీపములందు రెండుచేతులచే సోలపద్మకపిత్థహస్తములు పట్టినయెడల సూర్యహస్తమగును.

2. చన్ద్రహస్తలక్షణం.

ఎడమచేతియందు సోలపద్మహస్తమును, కుడిచేతియందు పతాకహస్తమును బట్టినయెడల చంద్రహస్తమగును.

3. అంగారకహస్తలక్షణం.

ఎడమచేత సూచీహస్తమును, కుడిచేతముష్టిహస్తమును బట్టినయెడల అంగారకహస్తమగును.

4. బుధహస్తలక్షణం.

ఎడమచేత సద్ధముగాముష్టిహస్తమును, కుడిచేతపతాకహస్తమును బట్టినయెడల బుధహస్తమగును.

5. బృహస్పతిహస్తలక్షణం.

రెండుహస్తములచే శిఖరహస్తమును జంధ్యమువలెబట్టి చూపి నయెడల బృహస్పతిహస్తమగును. ఈహస్తము ఋషులయందును, బ్రాహ్మణులయందును చెల్లును.

6. శుక్రహస్తలక్షణం.

ఎడమపక్క మీదుగాను, కుడిపక్క క్రిందుగాను ముష్టిహస్త ముపట్టినయెడల శుక్రహస్తమగును.

7. శనైశ్చరహస్తలక్షణము.

ఎడమచేత శిఖరహస్తమును, కుడిచేత త్రిశూలహస్తమును బ ట్టినయెడల శనైశ్చరహస్తమగును.

8. రాహుహస్తలక్షణం

ఎడమచేత సర్పశీర్షహస్తమును, కుడిచేతసూచీహస్తమును ప ట్టినయెడల రాహుహస్తమగును.

9. కేతుహస్తలక్షణము.

ఎడమచేత సూచీహస్తమును, కుడిచేత పతాకహస్తమునుబట్టి నయెడ కేతుహస్తమగును.

1. సింహహస్తలక్షణం.

కుడిచేత సింహముఖహస్తమునుబట్టి, దానివెనుకతట్టు పతాక హస్తమును ఎడమైనవ్రేళ్లు గలుగబట్టిన నది సింహముఖహస్తమగును.

2. వ్యాఘ్రహస్తలక్షణం.

అర్ధచంద్రహస్తమును అధోముఖముగ బట్టినయెడ పెద్దపులి యందుచెల్లును.

3. వృషభహస్తలక్షణం.

మధ్యమఅనామికలను కొంచెము అరచేతితట్టునకువంచి, వాని మీద అంగుష్టమునుజేర్చి, తక్కిన రెండువ్రేళ్లను చాచిపట్టినయెడల తలసింహ హస్తమగును. ఇది వృషభార్థమందు వినియోగించును.

4. ధేనుహస్తలక్షణం.

నడిమి వ్రేళ్లనుంచి, తక్కిన వ్రేళ్ళు చాచి, పట్టినయెడ సంకీర్ణ ముద్రిహస్తమవును, ఇది ఆవునందు, యంత్రఫేనమునందును చెల్లును.

5. పారావతహస్తలక్షణం.

కపోతహస్తమును పుంఖితాకారముగ బట్టినయెడల పావురమునకు చెల్లును.

6. కపోతహస్తలక్షణం.

కపోతహస్తమును అడ్డముగా బట్టినయెడ అడవిపావురమునకు చెల్లును.

7. పికహస్తలక్షణం.

అరాళహస్తమును పుంఖితముగబట్టినయెడ పికహస్తమగును. ఇదికోయిలకుపయోగించును.

8. చాతకహస్తలక్షణం.'

లాంగూలహస్తమును పుంఖితముగాబట్టినయెడల చాతకహస్తమగును. ఇది చాతకిపక్షికిచెల్లును.

9. శుకహస్తలక్షణం.

శుకతుండహస్తమును పుంఖితాకారముగబట్టినయెడ చిలుకయందు వినియోగించును.

10. భ్రమరహస్తలక్షణం.

ఇతరమైన భ్రమరహస్తమును పుంఖితముగబట్టినయెడ తుమ్మెదయందు వినియోగించును.

11. మయూరహస్తలక్షణం

మయూరహస్తమును పుంఖితాకారముగ బట్టినయెడ నెమలియందు వినియోగించును.

12. హంసహస్తలక్షణం.

మునుపుచెప్పిన హంసాస్యహస్తమును, హంసపక్షియందు వినియోగించును.

13. చక్రవాకహస్తలక్షణం.

అలపద్మహస్తమును పుంఖితములుగ బట్టినయెడ చక్రవాకపక్షి యందుపయోగించును.

☞ మరియు, ఈహస్తాదిదృష్టిభేదంబులలో ననేకంబులుగలవు. వర్తమానకాలమందు అభినయమునకు అత్యావశ్యకమైన హస్తాది దృష్టిభేదంబులు మాత్రము గ్రంథంబున చేర్చి రచియించడమైనది. ఈహస్తాదిదృష్టిభేదములను గురించి తెలియుటకు ప్రత్యేకము గ్రంథముగుటచే విస్తరించి తిరుగవ్రాయుట నవసరంబని, యెంచి అవసరమైన విషయములు సంగ్రహముగా ఇందు వ్రాయబడెను.

గద్య

ఆపస్తంభసూత్ర, కౌశికసగోత్రపవిత్ర, తత్వవిద్యావిశారద దేవులపల్లి
అచ్చన్నశాస్త్రి పౌత్ర, జ్యోతిష మంత్ర వైద్య, తత్వ విద్యావిశా
రద సరససంగీత సాహిత్య విభవ, వేంకటసుబ్బరాయ శాస్త్రి
సుపుత్ర, శ్రీగోపాలకృష్ణ కరుణాకటాక్షవీక్షా విమలీకృత,
సరససంగీత, రసాభినయ శాస్త్రపాండిత్య విశేషవైభవ
విద్వజ్జన విధేయ, వీరరాఘవమూర్తిశాస్త్రి నామ
ధేయప్రణీతంబైన అభినయస్వయంబోధిని రెండవ
భాగమున అభినయము లక్ష్యము చేసిన, స్వర
జతులుపదవర్ణములు శ్లోకపదములు
హస్తాది దృష్టిభేదంబులుగల నా
లుగు అధ్యాయములు
స్వరము.
సంపూర్ణము.
సంగీతము.

శుద్ధపత్రిక.

పుట.	పంక్తి	తప్పు.	ఒప్పు.
3	2	లక్షము	లక్ష్యము.
4	21	అతిశయును	అతిశయమును.
7	16	ఇష్టాజ్ఞానముచేత నైనా కలుగును.	ఇష్టాజ్ఞానముచేతనైన అనిష్టాజ్ఞానముచేతనైనా కలుగును.
9	9	శాత్వికబా	సాత్వికభావం.
12	12	గలుగుట	గలుగకుండుట
17	5	స్థితి	సిద్ధి.
21	8	భేదము	ఖేదము.
21	14	వివిఎలన	ఓవివలన.
22	21	మద్యమము	మద్యము.
31	25	కల్పసలు	కల్పనలు.
33	5	వండ్లు	పండ్లు.
36	24	గానీ	గ్లాని.
40	19	వికశించిన	వికసించిన
42	8	విథవాను	విభావాను.
43	3	గాని	గ్లాని.
43	6	స్పృతి	స్మృతి.
43	20	విథవానుభావ.	విభావానుభావ.
44	4	స్మ్రతి	స్మృతి.
44	14	విథవానుభావ	విభావానుభావ.
47	6	జగనీశు	జగదీశు
47	16	సచ్చారులై	సంచారులై
48	2	వల్లభ	వల్లభి
49	19	కార్శ్యము	కార్శ్యము,
52	17	యువసము	యువస్థము.
55	13	నలకరించుకొని	అలంకరించుకొని
65	7	చిన్నబిలము మ	ఛిన్నబిలమును.
71	5	దానివలంకలు	దానివలంకలు

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
71	9	ఎగరవేయుం	ఎగరవేయుంచు.
73	15	దూతికి	దూతిని.
74	17	నేరదయ	నెరదయ.
76	14	కనికమున	కనికరమున.
79	9	థళిరథళిర	థళిథళిర.
83	8	జగజగవీలల్	జగజగలీలల్
85	2	శృంగార	శృంగారరసము.
88	18	రఘుమ్మునగ	రఘువమ్మనగ.
89	18	బిలచినా	బిలచినావినవు
89	18	యేలరా	ఏలరా.
91	1	సమశరము	సుమశరము.
91	4	విడుగుము	విడుము.
92	18	రాగాచంద్రుడు	రాకాచంద్రుడు.
96	14	పెదపై	లెదపై
97	7	డేడబాసి	డెడబాసి.
102	7	కించునీకైన	కించుకైన.
105	21	చక్కుర	చక్కెర.
107	18	గంధులు	గంధములు.
110	1	క్షేత్రి	క్షేత్రియ.
111	16	నిన్ను	నిను్ను
114	18	యుదర	యుద్దగ
118	20	మెట్లన్నదో	మెట్లున్నదో
120	6	బలద్విరోధి	బలసద్విరోధి.
128	1	రాకపామ్మంటినే	రాకపోపామ్మంటినే
128	23	జాడగ	జాడగలమా.
129	14	టెవ్వరితర	టెవ్వరితరమా.
134	4	వర్లని	వల్లని.
134	16	బాలమువ్వ	బాలరోమువ్వ.
137	22	చిరజోడ	చిరతోడ.

పుట.	పంక్తి	తప్పు.	ఒప్పు.
141	5	నలపార్థ	గలపార్థ.
148	22	ఒనాతి	ఓనాతి.
163	5	నేగానర	నేగానుర.
167	22	వేడక	వేడుక.
173	15	నీమేనల	నీమేనల్ల.
174	11	మించని	మించిన.
179	6	చల్లనారాయెతెరా	చల్లనాయుతేరా.
187	1	నామోలి	నామోవి.
189	13	పోనవిబల్లి	పోనవిబల్కి.
194	1	ఏరా	ఏరామున్యగోపాల సామి
197	16	యింటిగట్టు	యింటిగుట్టు.
203	8	వన్నెకాడనాడ	వన్నెకాడనా.
209	1	విల్లుకాని	విలుకాని.
209	15	వల్లశిపల్లనై తే	పలసిపల్లనై తే.
216	20	యొదకైన	యొరకైన.
222	17	పర్యోడ	పర్యోద.
225	21	వసిన	యొఱసిన.
228	28	యేటిసద్ది	యేటిమద్ది.
231	5	వాడేల	వాడేల.
234	15	నరగించి	గరగించి.
239	4	దూపకురు	దూరీకురు.
239	8	భరేణం	భరేణ.
240	3	శారదపా	శారద.
264	11	గడలించుట	గదలించుట.
264	20	చాపు	చూపు.
269	10	కుచేర	కుబేర.
269	12	కుచేర	కిటా.—
282	22	స్వరము	సర్వము.